


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 18 జూలై 2021 | సంపుటి : 02 | సంచిక :354 | పేజీలు : 4 | వెల : రూ 3-00


# ఏపీలో నామినేటేడ్ పదవుల ప్రకటన



అమరావతి ఆంధ్రప్రదేశ్లో నామినేటెడ్ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. కాపు కార్పొరేషన్ ఛైర్మన్గా అడపా శేషగిరి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్గా ద్వారంపూడి భాస్కరరెడ్డి, వీఎంఆర్డీఏ ఛైర్మన్గా అక్కరమాని విజయనిర్మల, గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్గా రెడ్డి పద్మావతి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్గా గాదల బంగారమ్మ, మారిటైం బోర్డు ఛైర్మన్గా కాయల వెంకట్రెడ్డి, టిడ్కో ఛైర్మన్గా జమ్మాన ప్రసన్నకుమార్, హితకారిణి సమాజం ఛైర్మన్గా కాశీ మునికుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్గా అవనపు భావన, బుడా ఛైర్మన్గా ఇంటి పార్వతి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్గా సుధాకర్, ఏలేశ్వరం డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్గా శైలజ, డీసీసీబీ ఛైర్మన్గా నెక్కల నాయుడుబాబు, ఉమన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్గా హేమమాలిని, ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్గా రామారావు, ఏపీ ఎండీసీ ఛైర్మన్గా సమీమ్ అస్లాం , సుడా ఛైర్పర్సన్గా కోరాడ ఆశాలత, డీసీఎంఎస్ ఛైర్పర్సన్గా చల్లా సుగుణ (శ్రీకాకుళం జిల్లా), డీసీసీబీ ఛైర్మన్గా పరిమి రాజేశ్వరరావు (శ్రీకాకుళం జిల్లా), ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్గా హేమమాలినిరెడ్డి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్గా నార్తు రామారావు, సీడాప్ ఛైర్మన్గా సాది శ్యాంప్రసాద్రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్గా సువ్వారి సువర్ణ (శ్రీకాకుళం), అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా కోరాడ ఆశాలత (శ్రీకాకుళం), కొపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్పర్సన్గా చల్లా సుగుణ (శ్రీకాకుళం), డీసీసీబీ ఛైర్మన్గా కరిమి రాజేశ్వరరావు (శ్రీకాకుళం), ఏపీ మారిటైం బోర్డ్ ఛైర్మన్గా కాయల వెంకటరెడ్డి, ఏపీ టిడ్కో ఛైర్మన్గా జమ్మన ప్రసన్నకుమార్, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డ్ ఛైర్మన్గా గేదెల బంగారమ్మ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్గా రెడ్డి పద్మావతి (విజయనగరం), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్పర్సన్గా పార్వతి (విజయనగరం), డీసీఎంఎస్ ఛైర్మన్గా అవనాపు భావన (విజయనగరం), డీసీసీబీ ఛైర్మన్గా నెక్కల నాయుడుబాబు (విజయనగరం), ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్గా మొండితోక అరుణ్కుమార్, ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్గా షేక్ ఆసిఫ్, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్గా తాతినేని పద్మావతి, ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్గా తుమ్మల చంద్రశేఖరరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్గా తిప్పరమల్లి పూర్ణమ్మ (కృష్ణా), కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (ఆఅటూ) ఛైర్మన్గా పడమట స్నిగ్ధ (కృష్ణా), అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఓజఆం) ఛైర్మన్గా భవాని (కృష్ణా), సహకార సెంట్రల్ బ్యాంక్(ఆఅఅః) ఛైర్మన్గా తన్నేరు నాగేశ్వరరావు (కృష్ణా), రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్గా దవులూరి దొరబాబు, నాట్యకళ అకాడమీ ఛైర్మన్గా కుడుపూడి సత్య శైలజ, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్గా టి.ప్రభావతి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్గా ద్వారంపూడి భాస్కర్రెడ్డి, రూరల్ వాటర్ సప్లై సలహాదారుగా బొంతు రాజేశ్వరరావు, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా మేడపాటి షర్మిలారెడ్డి, రాజమండ్రి స్మార్ట్ సిటీ ఛైర్మన్గా చందన నగేష్, కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్గా రాజబాబు యాదవ్. హితకారిణి సమాజం ఛైర్మన్గా మునికుమారి (తూ.గో), ఏలేశ్వరం డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్గా తోలాడ శైలజ పార్వతి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్గా దూలం పద్మ (తూ.గో), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా రాగిరెడ్డి దీప్తి, సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్గా మణికుమారి (తూ.గో), రాజమండ్రి అర్బన్ బ్యాంక్ ఛైర్మన్గా గిరిజాల తులసి, ఈస్టర్న్ డెల్టా బోర్డ్ ఛైర్మన్గా ఏడిద చక్రపాణిరావు (తూ.గో), జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్(ఆఅఅః) ఛైర్మన్గా ఆకుల వీర్రాజు, సెంట్రల్ డెల్టా బోర్డ్ ఛైర్మన్గా కుడుపూడి వెంకటేశ్వర్ (తూ.గో), ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్గా వంకా రవీంద్రనాథ్, కార్మిక సంక్షేమ బోర్డు వైస్చైర్మన్గా దాయల నవీన్, రాష్ట్ర సాహిత్యం అకాడమీ ఛైర్మన్గా పిల్లంగొల్ల శ్రీలక్ష్మి, ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్గా కనుమూరి సుబ్బరాజు, రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు ఛైర్మన్గా బర్రి లీల, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా ఎం.ఈశ్వరి, ఏలూరు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్గా బొడ్డాని అఖిల , గ్రంథాలయ సంస్థ ఛైర్మన్గా చిర్ల పద్మశ్రీ (ప.గో), వెస్టర్న్ డెల్టా బోర్డ్ ఛైర్మన్గా గంజిమాల దేవి (ప.గో).

# నమ్ముకున్నోడికి ఇక తిరుగులేదు



అమరావతి: నిజం.. జగన్ ను నమ్ముకుంటే అంతే. ఏదో ఒక పదవి. కాస్త లేటయినా రాకతప్పదు. ఈరోజు నామినేటెడ్ పదవులను భర్తీ చేసినప్పుడు అదే విషయం మరోసారి స్పష్టమయింది. అందుకే జగన్ తో ఒకసారి షేక్ హ్యాండ్ ఇస్తే ఇక షేక్ అవ్వదు. వైసీపీలో ఇప్పుడు అదే మాట విన్పిస్తుంది. ఎవరినీ సంప్రదించలేదు. తానే నివేదికలను జిల్లాల నుంచి తెప్పించుకుని పదవులను భర్తీ చేశారు. ఒకేసారి 135 కార్పొరేషన్లకు ఛైర్మన్ పదవులు జగన్ ఇచ్చారు.

అందరినీ అందలం..

వీరిలో 76 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకకు, 59 మంది అగ్రవర్ణాలకు జగన్ కేటాయించారు. ఇందులో మరో ప్రాధాన్యత ఏంటంటే 56 శాతం మంది మహిళలు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు అయ్యారు. జగన్ తనను వెన్నంటి ఉన్న వారిని విస్మరించలేదు. వారిని సమయం వచ్చినప్పుడు అందలం ఎక్కించేందుకు సిద్దంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఈ పరిణామం పార్టీలో నేతలకు మరింత విశ్వాసం పెంచుతుంది. పార్టీ గడప దాటేందుకు కూడా నేతలు వెనకాడతారు. అక్రమాని విజయనిర్మల పోటీ చేసి ఓటమి పాలయినా వైసీపీనే నమ్ముకుని ఉండటంతో ఆమెకు విశాఖపట్నం మెట్రో అథారిటీ ఛైర్మన్ గా నియమించారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీకి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు మెట్టు గోవిందరెడ్డి, మల్ల విజయప్రసాద్ లను కార్పొరేషన్ ఛైర్మన్లు చేశారు. పెద్దాపురం వైసీపీ ఇన్ ఛార్జి దవులూరి దొరబాబుకు కూడా అవకాశం దక్కింది. రాజోలులో పోటీ చేసి ఓటమి పాలయిన బొంతు రాజేశ్వరరావును కూడా జగన్ అక్కున చేర్చుకున్నారు. ఇదే కాదు ప్రతి జిల్లాలో ప్రాధాన్యత ఉండేలా జగన్ జాగ్రత్తలు వహించారు. నందికొట్కూరులో పార్టీని విజయపథాన నడిపించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ ను చేశారు. పార్టీనే నమ్ముకుని జెండా పట్టుకుని తిరిగిన అడపా శేషుకు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ ను చేశారు. హిందూపురంలో ఫ్యాన్ పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న నవీన్ నిశ్చల్ కు కూడా పదవి ఇచ్చారు. ఇందులో తమకు పదవి వస్తుందని ఊహించలేదు కూడా.

అయినా కొన్ని వారాల పాటు కసరత్తులు చేసి మరీ ఒకేసారి 135 కార్పొరేషన్ల ఛైర్మన్లను నియమించడం సాధారణ వి షయం కాదు. అందుకే జగన్ ను నమ్ముకుంటే తిరుగులేదు అన్నది వైసీపీలో బలంగా వినిపిస్తుంది.

# మాట నిలబెట్టుకున్న సీఎం జగన్..

## బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి కీలక పదవి

అమరావతి: వైఎస్సార్సీపీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ్రెడ్డికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి కీలక పదవి కట్టబెట్టారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారటీ చైర్మన్ పదవి(శాప్)ని బైరెడ్డి సిద్ధార్థ్రెడ్డికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్లో శనివారం నామినేటెడ్ పోస్టులను ప్రకటించారు. దీనిలో భాగంగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పదవిని సిద్ధార్థ్రెడ్డికి అప్పచెప్పారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో వైసీపీ గెలుపునకు బైరెడ్డి కీలక పాత్ర పోషించారు. కాగా పాదయాత్ర సమయంలో నందికొట్కూరు ప్రచార సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. బైరెడ్డి తన



మనసులో ఉన్నాడని, అధికారంలోకి వచ్చాక కచ్చితంగా మంచి ప్రాధాన్యత గల పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్ర సయమంలో సీఎం జగన్ ఇచ్చిన హామీని ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా నెరవేర్చారని బైరెడ్డి అభిమానులు, నియోజకవర్గ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు పోస్ట్ ఇస్తున్నట్లు ప్రకటించగానే బైరెడ్డి ఇంటి దగ్గర. పార్టీ ఆఫీసు దగ్గర కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం నందికొట్కూరు నియోజవకర్గ ఇంచార్జ్గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనకు శాప్ పదవి రావడంపై బైరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు కడపలోని ఆయన నివాసంలో సిద్ధార్థ్ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. పోస్టుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 56 శాతం పదవులు కేటాయించారు. 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పదవులు ఇచ్చారు.

# అప్పుడే గెజిట్పై స్పందిస్తా: చంద్రబాబు

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రం ఇచ్చిన గెజిట్పై పూర్తిగా అధ్యయనం చేశాకే స్పందిస్తానని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విజయవాడలోని రమేశ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా నేత బచ్చుల అర్జునుడిని పరామర్శించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. బచావత్ ట్రైబ్యునల్కు, గెజిట్కు ఉన్న వ్యత్యాసాలను లోతుగా పరిశీలించాలని తెలిపారు. దీనిపై వైకాపా ప్రభుత్వం పారిపోయే ప్రయత్నం చేస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం పట్ల సీఎం జగన్ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతామని స్పష్టం చేశారు. ఇటీవల కృష్ణా జిల్లా పర్యటనలో చంద్రబాబుతో పాటు అర్జునుడు కూడా పాల్గొన్నారు. కార్యక్రమం ముగిశాక గుండెపోటు రావడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. అర్జునుడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు చంద్రబాబుకు తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల అధికార పరిధిని నిర్దేశించే గెజిట్ నోటిఫికేషన్ను నిన్న విడుదల చేశారు. దీన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లుల కంటే జాగ్రత్తగా



రూపొందించినట్లు కేంద్ర జల్శక్తి శాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ అవస్థి చెప్పారు. రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ అంశానికున్న సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకొని సీడబ్ల్యూసీ అధికారులు దీనిపై వ్యక్తిగత శ్రద్ధపెట్టి, రాత్రింబవళ్లు పనిచేసినట్లు ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే.

# రక్తం పీల్చే జలగకన్నా దారుణంగా జగన్: లోకేష్

అమరావతి: రక్తం పీల్చే జలగకన్నా దారుణంగా జగన్ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన ఆకాశమే హద్దుగా ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు దూసుకెళ్తున్నాయన్నారు. ఇండియన్ పెట్రోల్ లీగ్లో రికార్డుల మోత మోగిస్తూ పెట్రోల్ ధరను రూ.108, డీజిల్ ధరను రూ.100 చేసి బాదుడు రెడ్డి అనే పేరుని సార్ధకం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. 31 శాతం వ్యాట్+లీటర్కు రూ.4 అదనపు వ్యాట్+లీటర్కు రూ.1 రోడ్డు అభివృద్ధి సుంకం అన్నీ వెరసి ప్రజలపై బాదుడు రెడ్డి భారం లీటర్కు 30 రూపాయిలు చేరిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రం పన్నులు తగ్గించుకుంటే తక్కువ ధరకే పెట్రోల్, డీజిల్ ఇవ్వొచ్చని నీతి కబుర్లు చెప్పిన బాదుడు రెడ్డి ఇప్పుడు పన్నులు ఎందుకు తగ్గించడం లేదని ఆయన ప్రశ్నించారు.

# రానున్న 100-125 రోజులు అత్యంత కీలకం : వీకే పాల్

హైదరాబాద్ జూలై 17 కరోనా కేసుల తగ్గుదల రేటు తగ్గాయి. కానీ ఇది హెచ్చరికే అంటున్నారు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్. కరోనాపై పోరాటంలో రాబోయే 100 నుంచి 125 రోజులు అత్యంత కీలకమని.. సెకండ్ వేవ్ లో ఉధృతంగా నమోదైన కేసుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టినా.. కేసుల తగ్గుదల శాతం గత కొన్ని రోజులుగా తగ్గిందని తెలిపారు. రాబోయే 100-125 రోజులు అత్యంత కీలకమని.. వ్యాక్సినేషన్ల వేగంగా ఇంకా పెంచాల్సి అవసరం ఉందని తెలిపారు. జులై చివరి నాటికి 50 కోట్ల



వ్యాక్సిన్ డోసులను వేయాలనే టార్గెట్ ను పెట్టుకున్నామన్నారు. 66 కోట్ల డోసులకు కేంద్ర ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిందని.. దీనికి అదనంగా ప్రైవేట్ సెక్టార్ కు కూడా 22 కోట్ల డోసులు వెళతాయని చెప్పారు. మూడో వేవ్ ను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని టాస్క్ ఫోర్స్ ను ప్రధాని మోదీ ఆదేశించారని తెలిపారు. థర్డ్ వేవ్ లో ప్రాణనష్టం జరకుండా ఉండాలంటే జులై చివరినాటికల్లా వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలని అప్పుడే థర్డ్ వేవ్ ను కట్టడి చేయగలం అని తెలిపారు. టీకాలు వేయటం వేగవంతం చేయటమే కరోనా కట్టడికి ఉన్న ఏకైక మార్గమని అందుకే ప్రతీ ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకున్న పోలీసు సిబ్బంది కోవిడ్ వల్ల మరణించే ప్రమాదాన్ని నివారించారని చెప్పారు. తమిళనాడులో ఫ్రంట్లైన్ కార్మికుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై జరిగిన అధ్యయనంలో ఇది వెల్లడి అయ్యిందని తెలిపారు. "డెల్టా వేరియంట్-ఆధారిత సెకండ్ వేవ్లో కరోనావైరస్ కారణంగా 95 శాతం మరణాలను నివారించడంలో అధిక సంఖ్యలో ఉన్న పోలీసు సిబ్బందికి రెండు డోసుల జూఎ×ఐ-19 వ్యాక్సిన్ విజయవంతమైందని అధ్యయనం తెలిపిందని అన్నారు. 1,000 మందికి జూఎ×ఐ-19 మరణాలు సంభవించని వారిలో 1.17, పాక్షికంగా టీకాలు వేసిన వారిలో 0.21 మరియు పూర్తిగా టీకాలు వేసిన వారిలో 0.06 మంది ఉన్నారని అధ్యయనంలో తేలింది.

# 'సీఎం జగన్ కాపులకు పెద్ద పీట వేశారు

విజయవాడ: వైఎస్సార్సీపీ నేత అడపా శేషుకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. ఆంధ్రప్రదేశ్లో శనివారం నామినేటెడ్ పోస్టులను ప్రకటించారు. దీనిలో భాగంగా అడపా శేషుకు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. తనకు ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అడపా శేషు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సీఎం జగన్.. వైఎస్సార్సీపీ కార్యకర్తలను ఎప్పుడూ మరువలేదు. రాష్ట్రంలో సీఎం జగన్ కాపులకు పెద్ద పీట వేశారు. పార్టీకి మంచి పేరు తీసుకుని వచ్చే విధానంగా పని చేస్తానువవ అని అడపా శేషు తెలిపారు. "రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ కాపు కార్పొరేషన్. నిబద్ధతతో పని చేస్తాను. కాపు కులానికి అండగా ఉంటాను. ముఖ్యమంత్రి జగనన్నను నమ్ముకుంటే కచ్చితంగా ప్రతిఫలం ఉంటుంది. రాష్ట్రంలో సీఎం జగన్ అవినీతి రహిత పాలన అందిస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం జగన్ కాపు కార్పొరేషన్కే ఎక్కువగా నిధులు ఇచ్చారు అని అడపా శేషు తెలిపారు.



# సంపాదకీయం

ఆదివారం 18 జూలై 2021

## జాతీయ రాజకీయాల్లో ఏం జరుగుతోంది?


ప్రశాంత్ కిశోర్ స్టైల్ ఆఫ్ పాలిటిక్స్ భారత రాజకీయాలకు కొత్త. గడచిన ఎనిమిది సంవత్సరాలుగా విస్తృతంగా చర్చల్లో నలిగిన వ్యూహకర్త ఆయనే. అంతకు ముందు భారత్ లో ప్రొఫెషనల్ స్ట్రాటజిస్టుల పాత్ర చాలా పరిమితం. ఏ పార్టీకి ఆ పార్టీ వ్యూహారచనలు సొంతంగా చేసుకుంటుండేది. కానీ ఇప్పుడు దేశంలో ఇదొక వృత్తిగా మారింది. జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న వ్యక్తిగా ప్రశాంత్ కిశోర్ మారిపోయారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, రకరకాల సమీకరణలతో సామాజిక మాధ్యమాలు మొదలు సంఘటిత వేదికల వరకూ కొత్త ఒరవడిని అనుసరించడం ప్రశాంత్ కిశోర్ స్పెషాలిటీ. ఇప్పుడు మరొక కొత్త వ్యూహంతో ముందుకు వస్తున్నారు. దేశంలో మోడీ హవా తగ్గినా ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. ఈ స్థితిలో అందరికీ ఆమోదయోగ్యమైన జాతీయ రహస్య కూటమిని నెలకొల్పాలనేది ఆయన ఆలోచన. ఏ పార్టీకి ఆ పార్టీ సొంతంగా, స్వతంత్ర వైఖరితో తలపడుతున్నట్లు కనిపిస్తుంది. కానీ అంతర్గతంగా బీజేపీకి ప్రత్యామ్నాయంగా జాతీయ ప్రత్యామ్నాయానికి అవసరమైన సహకారం అందచేస్తాయి. దీనివల్ల ఆయా పార్టీలకు వచ్చిన నష్టం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు విభేదించుకోవచ్చు. ఈ డేంజరస్ గేమ్ ను నడిపే సూత్రధారిగా తానే ఉండటానికి ముందుకు వస్తున్నారు ప్రశాంత్ కిశోర్. పూర్తి స్థాయి రాజకీయవేత్తగా మారడానికి ముందుగా అనుసంధానకర్తగా అడుగులు వేస్తున్నారు.దేశంలో బీజేపీ తర్వాత పెద్ద పార్టీ కాంగ్రెసు. సోనియా, రాహుల్, ప్రియాంక నాయకత్రయం. వీరి సహకారం లేకుండా బీజేపీని గద్దె దించడం అసాధ్యం. కాంగ్రెసుకు నాయకత్వం ఇచ్చేట్లయితే జాతీయంగా యూపీఏ కూటమి ఆయా ప్రాంతీయ పార్టీలతో అవగాహనకు సిద్దంగా ఉంది. కానీ చాలా చోట్ల ప్రాంతీయ పార్టీలు హస్తం పార్టీతో ప్రత్యక్షంగా చేతులు కలిపేందుకు సిద్దంగా లేవు. దాంతో 2024 లో కూడా మళ్లీ ఓటర్లు బీజేపీకే పట్టం గట్టవచ్చు. దీనిని ఊహించే ప్రశాంత్ కిశోర్ రంగంలోకి దిగారు. బీజేపీతో ముఖాముఖిలో కాంగ్రెసు 194 స్థానాల్లో ప్రభావం చూపుతుందని ఆయన గణాంకాలను సమీకరించారు. వాటిని రాహుల్, ప్రియాంకల ముందు ఉంచారు. ఆయా స్థానాల్లో మూడో పార్టీ ప్రముఖంగా రంగంలో లేకుండా బీజేపీ వర్సెస్ కాంగ్రెసు ఉండేలా తాను బాధ్యత తీసుకుంటానని ప్రశాంత్ కిశోర్ హామీ ఇచ్చారు. బదులుగా మిగిలిన స్థానాల్లో కాంగ్రెసు నామమాత్రపు పోటీకే పరిమితం కావాలి. బలంగా ఉన్న బీజేపీ ప్రత్యర్థులకు సహకరించాలి. తద్వారా కమలం పార్టీని మట్టికరిపించాలి. ఈ ఫార్ములా వల్ల కాంగ్రెసు కు గ్యారంటీ విజయాలుంటాయి. ఇతర ప్రతిపక్షాలూ గెలుస్తాయి. మోడీని గద్దె దింపేందుకు వీలవుతుంది. ఈ ప్రతిపాదనపై తాజాగా చర్చలు మొదలయ్యాయి.ఇప్పటికే దేశ రాజకీయాల్లో రెండు కూటములున్నాయి. కాంగ్రెసు సారథ్యంలోని యూపీఏ, బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ. ఈ రెంటినీ కాదని మరో కూటమి కట్టడం నేలవిడిచి సాము చేయడమే. కలగూర గంప వంటి ప్రాంతీయ పార్టీలతో ప్రయోగం చేయడం చుక్కాని లేని నావ వంటిదే. ఆమేరకు సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ప్రశాంత్ కిశోర్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. మూడో కూటమి అనేది ప్రవేశిస్తే బీజేపీకి అడ్వాంటేజ్ గా మారుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేశారు. అందువల్ల బహిరంగంగా ఇప్పుడున్న రెండు కూటములే రంగంలో ఉంటాయి. కానీ ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెసు సహకరిస్తుంది. తద్వారా జాతీయ ప్రత్యామ్నాయానికి మార్గం ఏర్పాటు చేస్తుంది. అధికారికంగా ఎటువంటి పొత్తు ఉండదు. ఎన్నికల తర్వాత అవసరాన్ని బట్టి ఏం చేయాలనే అంశంపై కామన్ మినిమం ప్రోగ్రాం నిర్ణయించుకుంటారు. ఈ ప్రతిపాదనను కాంగ్రెసు పెద్దల ముందు ఉంచి ప్రశాంత్ కిశోర్ వారి అభిప్రాయాలను సేకరించారు. ఇప్పటికే ఈ విషయంపై శరద్ పవార్, మమతా బెనర్జీ వంటి నాయకులతోనూ ప్రశాంత్ కిశోర్ ఈ అంశాన్ని చర్చించారు. వారు సానుకూలత వ్యక్తం చేసిన తర్వాతనే కాంగ్రెసు నాయకులను కలిశారు.ప్రశాంత్ కిశోర్ ఆలోచన బాగానే ఉన్నప్పటికీ ఇందులో అనేక చిక్కులు ఇమిడి ఉన్నాయి. రహస్య పొత్తుల అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వడం కష్టం. అంతేకాకుండా క్యాడర్ లోనూ కన్ఫ్యూజన్ ఉంటుంది. చాలా చోట్ల పార్టీ అభ్యర్థులను బలి పశువులను చేసినట్లవుతుంది. 2019 ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెసు పార్టీ దేశవ్యాప్తంగా 400 పైచిలుకు స్థానాల్లో పోటీ చేసింది. అందులో సీరియస్ గా పోటీ పడేవి 240 స్థానాలు ఉంటాయి. మిగిలిన 160 స్థానాల్లో నామ్ కే వాస్తే గా మాత్రమే కాంగ్రెసు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అయినా ఎంతో కొంత మేరకు ప్రతిపక్షాల ఓట్లను చీలుస్తున్నారు. ఫలితంగా చాలా చోట్ల బీజేపీ లాభపడుతోంది. ప్రశాంత్ కిశోర్ ప్రతిపాదన ప్రకారం కాంగ్రెసు పార్టీ ముఖాముఖిగా సవాల్ విసరలేని స్థానాల్లో బలహీనమైన అభ్యర్థులను బరిలోకి దింపాలి. అక్కడ ఉన్న బీజేపీ యేతర పార్టీకి సహకరించాలి. అంటే తన అభ్యర్థులను తానే ఓడించుకుంటూ ప్రతిపక్షానికి పట్టం గట్టే విధంగా స్థానికంగా వ్యూహరచన చేయాలి. బదులుగా కాంగ్రెసు బలంగా ఉన్న చోట్ల ప్రతిపక్షాలన్నీ ఆ పార్టీకి సహకరిస్తాయి. ఈ ప్రతిపాదనపై కాంగ్రెసులో మల్లగుల్లాలు మొదలయ్యాయి. ఇటువంటి గూడుపుఠాణి వ్యూహాలు ఒక్కోసారి బూమ్ రాంగ్ అయ్యి మొదటికే మోసం వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. అధికారికంగా పొత్తులు లేకుండా , అవగాహన కూడా లేకుండా బీజేపీని ఓడించాలనే ఏకైక కోరిక ఇందులో కనిపిస్తోంది. పార్టీలలో సైద్ధాంతిక చిత్తశుద్ధి లేని ఈ ప్రయత్నాలు గమ్యం చేరుస్తాయా? అన్నది ఒక ప్రశ్న. అసలు ప్రశాంత్ కిశోర్ చేసిన ఈ ప్రతిపాదనను మిగిలిన ప్రాంతీయ పార్టీలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తాయా? అన్నది మరో ప్రశ్న.

## తెలంగాణ లెక్కలు తీస్తున్నారు

విజయవాడ, జూలై 17, (న్యూస్ పల్స్)తెలుగు సినిమాలో గుర్తుకొస్తున్నాయి అన్న పాట ఉంది. ఇపుడు ఏపీ సీఎం జగన్ కి కూడా అలాగే అన్నీ గుర్తుకువస్తున్నాయి. చేతికి ఎముక లేదు అనిపించుకోవడానికి దొరికిన కాడిని అప్పులు చేసి మరీ సంక్షేమ పథకాలు పేరిట పంచుడు ప్రోగ్రాం చేశారు. ఇపుడు ఏపీ ఆర్ధిక పరిస్థితి పతనం అంచున ఉంది. ఒక్క రూపాయి అప్పు కొత్తగా పుట్టే సీన్ లేదు. మరో వైపు చూస్తే దైనందిన వ్యవహారాలకు కూడా డబ్బులు లేని దారుణమైన పరిస్థితి. కేంద్రం రుణ పరిమితి విధించడంతో ఏపీ సర్కార్ కి చేతులూ కాళ్ళూ ఆడడంలేదు. ఈ నేపధ్యంలో జగన్ కి మనం అప్పులు చేయడం కాదు, మనకు ఎవరు బాకీలు ఉన్నారు అన్న సంగతి తెలంగాణాతో సంబంధాలు బాగా ఉన్న రోజుల్లో ఏమీ గుర్తుకురాలేదు. ఆలింగనాలు, పిచ్చాపాటీ ముచ్చట్లు, బిర్యానీ విందులతో తొలి ఆరు మాసాలు జగన్ కేసీయార్ దోస్తీ గడిచింది. కేసీయార్ కి ఏం పోయింది. ఆయనది సంపన్న రాష్ట్రం. పైగా ఏపీతో స్నేహంగా ఉంటే వారు కూడా ఏమీ అడగరన్న గడుసుతనాన్ని ప్రదర్శించారు. జగన్ దానికి పొంగిపోయారు. అందువల్ల విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సినవి ఏవీ అడగకుండానే పొద్దు పుచ్చారు. ఇపుడు కృష్ణా జలాల పేరిట కేసీయార్ నానా యాగీ చేశాక కానీ జగన్ కి తత్వం బోధపడలేదు. దానికి తోడు, అప్పులతో పుట్టలా తయారైన ఏపీకి అర్జంటుగా డబ్బులు కావాలి. దాంతో తెలంగాణా సర్కార్ ఇవ్వాల్సిన విద్యుత్ బకాయిలు గుర్తుకు వచ్చాయట.ఇపుడు జగన్ కరెక్ట్ రూటు లో పడ్డారని అంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి 6 వేల 112 కోట్ల రూపాయలు రావాలని లెక్కలు తేల్చారు. వీటిని గట్టిగా అడగాలని కూడా వైసీపీ ఎంపీలకు జగన్ చెప్పారుట. పార్లమెంట్ లో డిమాండ్ చేయడం ద్వారా కేంద్రం జోక్యం చేసుకుని తెలంగాణా నుంచి ఇప్పించాలని కోరుతున్నారుట. అదే విధంగా కేంద్రం నుంచి ఏపీకి ఎంత రావాలి అన్న దాని మీద కూడా చిట్టాపద్దులు తీయించారుట. అవి కూడా వేల కోట్లలో ఉన్నాయి. మరి వాటి మీద పోరాడాలని ఎంపీలకు జగన్ దిశానిర్దేశం చేశారు. అంటే ఈ నిధులు అన్నీ వస్తే ఏపీ బండి కదులుతుంది. అప్పులు చేయకుండా కొంతకాలం అయినా గడపవచ్చు అన్నది జగన్ ఆలోచనగా ఉందిట.ఇక ఏపీకి తెలంగాణా నుంచి చాలా రావాలి.

విభజన తరువాత ఉమ్మడి ఆస్తులు అన్నీ కూడా తెలంగాణాలోనే ఉండిపోయాయి. వాటి లెక్కలు కూడా తేల్చాలి. నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది తిరగకుండానే ఉమ్మడి రాజధానిని వదులుకుని విజయవాడ వచ్చేశారు. ఆయన ఓటుకు నోటు కేసులో చిక్కుకుని అలా ఆస్తులన్నీ వదిలేశారు. జగన్ స్నేహమనే భ్రాంతిలో పడి రెండేళ్ళుగా నోరెత్తడంలేదు. ఇపుడు వాటి కథ కూడా తేల్చితే ఏపీకి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది అని ఆర్ధిక నిపుణులు అంటున్నారు. ఏపీ అప్పుల పాలు కాకుండా ఉండాలి అంటే తెలంగాణా నుంచి న్యాయంగా రావాల్సింది దక్కించుకోవాలి. ఈ విషయంలో కేంద్ర సాయం తీసుకోవాలి. అదే విధంగా కేంద్రం నుంచి కూడా పెద్ద ఎత్తున రావాల్సిన నిధులు వ్యూహం ప్రకారం తెచ్చుకోవాలి. అంతే తప్ప అప్పులు దొరికాయి కదా అని చేసుకుంటూ పోతే ఏపీ చితికిపోవడం ఖాయమేనని మేధావులు చెబుతున్నారు. మరి జగన్ రూట్ కరెక్టేనట.

## వారసుల కోసం తగ్గుతున్న జేసీ బ్రదర్స్



అనంతపురం, జూలై 17, (న్యూస్ పల్స్)రాయలసీమలో పెద్ద నాయకులు, పెద్ద గొంతు కలిగిన నేతలుగా జేసీ సోదరులు ఉన్నారు. వారు ఏ పార్టీలో ఉన్నా కూడా వారి బలం వారికి ఉంటుంది. రాజకీయ గుర్తింపు కూడా వారికి అలాగే దక్కుతుంది. కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన జేసీ సోదరులు 2014 నుంచి 2019 వరకూ ఎంత హడావుడి చేయాలో అంతా చేశారు. జగన్ మీద వారు ఆడిపోసుకోని రోజు అంటూ లేదు. నాడు చంద్రబాబు పెదవుల మీద చిరునవ్వు కోసం జేసీ బ్రదర్స్ ఏకంగా బహిరంగ సభలలోనే జగన్ మీద తీవ్రమైన పదజాలాన్ని ఉపయోగించారు.అలా వారు నాడు నోరు పారేసుకోవడం వల్ల టీడీపీకి ఏం లాభం కలగలేదు, పైగా జేసీ బ్రదర్స్ కే భారీ నష్టం దాపురించింది. సొంత కులంలోనే వారు చెడ్డ అయిపోయారు. ఆ ఫలితాన్ని 2019 ఎన్నికల్లో చవిచూశారు. ఆ తరువాత కూడా చాన్స్ వస్తే చాలు జగన్ మీద మాటల తూటాలను ప్రయోగించేవారు. అయితే ఇంతలా దూకుడు మీద ఉండే జేసీ బ్రదర్స్ ఒక్కసారిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోవడానికి కారణం ఏంటి అన్నది చర్చగా ఉంది. చంద్రబాబుని పొగుడుతూ జగన్ని తెగనాడే జేసీ దివాకరరెడ్డి ఈ మధ్య అసలు మీడియాకు చిక్కకుండా నల్లపూసగా మారిపోయారు.అయితే దీనికి కొన్ని రాజకీయ కారణాలు ఉన్నాయని అంటున్నారు. జగన్ విషయంలో దూకుడుగా వెళ్ళి 2019 ఎన్నికల్లో ఫలితాన్ని చూసిన జేసీ బ్రదర్స్ కు 2021లో కొంత అవగాహన వచ్చింది అంటున్నారు. ముఖ్యంగా తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ పదవి విషయంలో జేసీ ప్రభాకరరెడ్డికి చాన్స్ ఇస్తూ వైసీపీ వ్యవహరించిన తీరుతోనే జేసీలు మెత్తబడ్డారని టాక్. నాడు కనుక తలచుకుంటే ఆ చైర్మన్ పీఠం కచ్చితంగా వైసీపీక దక్కేది. జగన్ జోక్యం చేసుకుని ఫిరాయింపులు వద్దు అని చెప్పారని అంటారు. జేసీ ప్రభాకరరెడ్డి ఇదే విషయాన్ని మీడియా ముఖంగా చెప్పి జగన్ దయతోనే తాను చైర్మన్ అయ్యానని అన్నారు.అనంతపురం జిల్లాలో ఎంత కాదనుకున్నా జేసీ బ్రదర్స్ రాజకీయ ప్రాబల్యం కాదనలేనిది. ఇక 2024 నాటికి తమకు రాజకీయాలు వద్దు అనుకుంటున్న ఈ బ్రదర్స్ వారసుల కోసం కొంత తగ్గుతున్నారు అంటున్నారు. టీడీపీకి సీమలో పెద్దగా సీన్ లేకపోవడం, టీడీపీలో తమకు విలువ లేకపోవడంతో మూడేళ్ల పాటు కామ్ గా ఉండి వచ్చే ఎన్నికల నాటికి అనూహ్య నిర్ణయమే తీసుకుంటారు అంటున్నారు. తాము సైలెంట్ గా ఉండి వారసులను వైసీపీలోకి పంపినా ఆశ్చర్యం లేదు అంటున్నారు. మరో వైపు జగన్ కి కూడా ఈ జిల్లా అతి ముఖ్యం. జేసీ బ్రదర్స్ సహకరిస్తామంటే ఓకే చెప్పేందుకు రెడీ అంటున్నారు. ఇన్నాళ్ళూ ఆభిజాత్యాల కారణంగానే ఒకరిని ఒకరు అర్ధం చేసుకోలేదని, ఇపుడు కొంత అవగాహన కుదిరిందని అన్నీ అనుకున్నట్లుగా జరిగితే జిల్లాలో సంచలన రాజకీయాలు చోటు చేసుకుంటాయని అంటున్నారు.

## విజయసాయి... చెబితేనే పదవులు

విశాఖపట్టణం, జూలై 17, (న్యూస్ పల్స్)డ్డించేవారు మనవాడైతే.. మనం ఏ బంతిలో కూర్చున్నా.. ఇబ్బందిలేదన్నట్టుగా ఉంది.. వైసీపీలో కొందరి నేతల పరిస్థితి. వాస్తవానికి ఏ పార్టీలో అయినా.. కొద్దిపాటి గుర్తింపు కోసమే నేతలు అల్లాడిపోతున్నారు. దీనికిగాను పార్టీ జెండా పట్టుకుని హడావుడి చేయడమో.. లేక మీడియా మీటింగులు పెట్టి ప్రత్యర్తుల దుమ్ముదులపడమో చేస్తుంటారు. ఇక, పదవులు ఆశించే వారైతే మరింతగా కష్టపడాలి. అధినేత దృష్టిలో పడేందుకు అహరహం శ్రమించాలి. ఇది.. ఏ పార్టీలో అయినా ఉన్నదే. అయితే.. ఇప్పుడు చిత్రంగా వైసీపీలో కొత్త ముఖాలకు అడిగిందే తడవుగా పదవులు దక్కుతున్నాయట!అయితే.. ఇక్కడ ఒకే ఒక్క షరతు ఉంది. అందేంటంటే.. పార్టీలో నెంబర్ 2గా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి ఆశీస్సులు ఉంటే చాలని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఆయన ఆశీస్సులతో ఎలాంటి హడావుడి లేకుండా పదవులు పొందిన వారి ఉదాహరణలు ఈ సందర్భంగా పేర్కొంటుండడం గమనార్హం. విజయనగరం జిల్లా గిరిజన కార్పొరేషన్ అధ్యక్ష పదవి విషయంలో ఇలాంటి కథే నడిచిందని జిల్లాలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. గిరిజన కార్పొరేషన్ అధ్యక్ష పదవి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణికి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. నిజానికి విజయనగరంపై బొత్స సత్యనారాయణకు పట్టు ఎక్కువ.ఆయన కనుసన్నల్లోనే రాజకీయాలు నడుస్తున్నాయి. అయితే ఆయనకు కూడా చెక్ పెట్టేలా విజయసాయిరెడ్డి వ్యూహాత్మకంగా తన వర్గాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే టీడీపీ నుంచి వచ్చిన శోభా స్వాతిరాణిని తన కూటమిలో చేర్చుకున్నారు. ఇక్కడ చిత్రం ఏంటంటే.. శోభ ఎక్కడా.. బయటకు రారని, ఏం చేయాలన్నా.. ఫోన్లపైనే లాగించేస్తారని పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది. అంతేకాదు? ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారికి? జెండాలు మోసిన వారికి.. గత సర్కారు హయాంలో లాఠీ దెబ్బలు తిన్నవారికి కూడా దక్కని.. ఇమేజ్.. శోభకు దక్కుతోందన్నది పెద్ద టాక్.వాస్తవానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో శోభాస్వాతీరాణి అనూహ్యంగా తెరపైకి వచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో సాలూరు అసెంబ్లీ, అరకు పార్లమెంటరీ అభ్యర్థిత్వాన్ని ఆశించారు. కానీ ఇవేవీ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కీలక నేత, ఎంపీ విజయసాయిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అయినా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. పార్టీ శ్రేణులు కూడా ఆమెను పెద్దగా పట్టించుకున్నట్టు లేదు. కానీ, విజయ సాయిరెడ్డి వర్గంగా మాత్రం ప్రచారంలో ఉన్నారు. ఇటీవల అనూహ్యంగా నామినేటెడ్ పదవుల కేటాయింపులో ఆమె పేరు తెరపైకి వచ్చింది. త్వరలోనే గిరిజన కార్పొరేషన్ జిల్లా పదవులు ఇస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.ఈ జాబితాలో ఫస్ట్ పేరు శోభదే కావడం.. ఆసక్తిగా మారింది. దీనిపై పార్టీలో.. ముఖ్యంగా గిరిజన సంఘాల నేతల్లో భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. ఆవిర్భావం నుంచీ సేవలందించిన గిరిజన నేతలను కాదని.. ఉద్యోగాలను సైతం వదిలి పార్టీ బలోపేతానికి శ్రమించిన వారిని పక్కన పెట్టి నిన్నగాక మొన్న వచ్చిన వారికి పదవులు ఇస్తారా ? అనేది ఇప్పుడు పెద్దటాక్. ఇక విశాఖ జిల్లాలో పలు నామినేటెడ్ పదవుల భర్తీలో స్థానిక నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు కాకుండా సాయిరెడ్డి చెప్పిన వారికే పదవులు వస్తున్నట్టు భోగట్టా ? అయితే, ఇంత జరుగుతున్నా.. ఎవరూ నోరు మెదపక పోవడం గమనార్హం. మరి విజయ సాయిరెడ్డా మజాకా! అంటున్నారు పరిశీలకులు.

## రాష్ట్ర క్రీడాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి..

నందికొట్కూరు. జులై 17 రాష్ట్ర క్రీడా భివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవికి నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శనివారం నామినేటెడ్ పదవులను ప్రకటించింది.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి నామినేటేడ్ పదవి దక్కడంతో నందికొట్కూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ గా వచ్చి పటేల్ విగ్రహం కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా పాత బస్ స్టాండ్ నందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నామినేటెడ్ పదవుల్లో మహిళలు, వెనకబడిన వర్గాలు, దళితులకు ప్రాధాన్యం ఇచ్చారు. పోస్టుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు

**నందికొట్కూరు లో అభిమానుల కోలాహలం...**

**బాణాసంచా కాల్చి స్వీట్ లు పంచిన వైసీపీ కార్యకర్తలు...**

56 శాతం పదవులు కేటాయించారు. 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పదవులు ఇచ్చిన ఘనత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. పదవుల భర్తీలో సీఎం సామాజిక న్యాయం పాటిస్తు ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం హర్షణీమన్నారు . ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 76 పదవులు ఇచ్చి వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు చినరాజు, లాల్ ప్రసాద్, గఫూర్,వైసీపీ నాయకులు బద్దుల శ్రీకాంత్, రమేష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ మండ్లెం రమణ, కే. వి. రమణ, ఉస్మాన్ భేగ్, అబ్దుల్లా, చల్లా శివా రెడ్డి, చింత విజ్జి, కిరణ్ కుమార్ రెడ్డి, మైనార్టీ తాలూకా అధ్యక్షులు అబూ బక్కర్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు పగడం రాఘవ, ఏసన్న, రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ రాజధానికి వడివడి అడుగులు

విశాఖపట్టణం, జూలై 17, (న్యూస్ పల్స్)రాజకీయం అంతా కూడా ఇక మీదట విశాఖలోని గంభీర సాగరం మౌనంగా చూస్తుందా అంటే సమాధానం అవును అనే వస్తోంది. విశాఖ బీచ్ ప్రశాంతంగా ఉంటుంది అంటారు. కూల్ కూల్ అని చెబుతారు. కానీ ఇపుడు మాత్రం ఆ పరిస్థితి లేదనే అంటున్నారు. అక్కడ అంతా హాట్ పాలిటిక్స్ జోరుగా సాగిపోతున్నాయి. దీనికి మూలం వైసీపీ సర్కార్ విశాఖకు పాలనా రాజధానిని ప్రతిపాదించడం. దాంతో ఇటు విశాఖ నుంచి అటు భీమిలీ దాకా ఉన్న పాతిక కిలోమీటర్ల ప్రాంతమంతా రాజకీయ తుఫాన్ కి కేంద్ర బిందువు అవుతోంది. విశాఖలో రాజధాని వస్తే సీఎం క్యాంప్ ఆఫీస్ ఎక్కడ. సచివాలయం ఏ వైపున, మంత్రుల క్వార్టర్లు ఎక్కడ ఇవన్నీ పెద్ద చర్చగానే ఉన్నాయి. వాటికి జవాబుగా విశాఖ బీచ్ ని వైసీపీ పెద్దలు ఎంచుకుంటున్నారు. ఇక్కడ ప్రభుత్వ టూరిజం రిసార్ట్స్ నుంచి ప్రైవేట్ రంగంలో నిర్మాణం జరుపుకున్న కట్టడాల వరకూ అన్నీ కూడా టేకోవర్ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారని తెలుస్తోంది. అంటే ఈ మొత్తం ఏరియా అంతా ప్రభుత్వ పాలనా కేంద్రంగానే ఉంటుంది అన్న మాట. ప్రైవేటుకి చోటు అసలు ఉండదని కూడా చెబుతున్నారు.విశాఖలో ఏకైక స్టూడియో ఉంది. రెండు దశాబ్దాల క్రితం టీడీపీ ఎంపీగా ఉన్న టాలీవుడ్ ప్రొడ్యూసర్ రామానాయుడు విశాఖలో 35 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని నామమాత్రపు ధరకు తీసుకుని స్టూడియో కట్టారు. ఈ స్టూడియోను 2008లో ప్రారంభించినా ఇప్పటిదాకా హడావుడి అయితే లేదు. ఒక దశలో దాన్ని కూడా టూరిజం స్పాట్ గా మార్చేశారు. ఇక్కడ సినిమాలు తీయడానికి కూడా ఎవరూ రావడం లేదు. అయితే కొండమీద పదెకరాల స్థలంలో అత్యాధునిక సదుపాయాలతో ఉన్న ఈ స్టూడియో మీద వైసీపీ సర్కార్ పెద్దల కన్ను ఉందని అంటున్నారు. దీన్ని టేకవర్ చేస్తే ప్రభుత్వానికి మౌలికపరమైన అవసరాలు చాలా వరకూ తీరిపోతాయని అంటున్నారు.అయితే ఈ స్టూడియోకు స్థలాన్ని చంద్రబాబు సీఎం గా ఉండగా ఇచ్చారు. పైగా దగ్గుబాటి ఫ్యామిలీ రాజకీయాల్లో లేకపోయినా టీడీపీకి సానుభూతిపరులు అని చెబుతారు. ఇక వారి కుటుంబానికే చెందిన కేంద్ర మాజీ మంత్రి పురంధేశ్వరి బీజేపీలో ఉన్నారు. ఇలా విపక్షాల మద్దతు అయితే నాయుడు గారి కుటుంబానికి గట్టిగానే ఉంది. ఈ స్టూడియో ఇచ్చేస్తే ఇంతకు రెట్టింపు భూమి వేరే చోట ఇస్తామని ప్రభుత్వ పెద్దలు కోరారని ప్రచారం అయితే సాగుతోంది. అయితే తమ తండ్రి తీపి గురుతుగా దాన్ని తాము అలాగే ఉంచుకుంటామని ఎవరికీ ఇవ్వబోమని వారు తెగేసి చెప్పినట్లుగా కూడా అంటున్నారు.అయితే ఇది నామమాత్రపు ధరతో ప్రభుత్వం ఇచ్చింది. అందులో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వానికి ఎపుడు అవసరం అయితే అపుడు టేకోవర్ చేసుకుంటామని కూడా ఉంటుంది. ఇపుడు ఆ క్లాజ్ ని ఉపయోగించి బలవంతంగా అయినా తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలు చూస్తున్నారని టాక్. అయితే అదంత సులువు కాదని అంటున్నారు. అవతల టీడీపీ సహా అన్ని పార్టీలు సర్కార్ ని నిలదీస్తాయి. పైగా ఒక బలమైన సామాజికవర్గాన్ని టార్గెట్ చేస్తున్నారు అన్న సంకేతం కూడా వెళ్తుంది. మొత్తానికి విశాఖలో ప్రభుత్వ భవనాలకు వేరే మార్గాలు చూడాలి కానీ విశాఖను సినీ రాజధాని అని ఒక వైపు చెబుతూ మరో వైపు స్టూడియో తీసుకోవడం తప్పనే మేధావులు అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## కావలి లో 1000 కోట్ల కబ్జా

నెల్లూరు, జూలై 17, (న్యూస్ పల్స్)అధికార పార్టీలోని ఎంఎల్ఏ షాడోలైన ప్రముఖ నాయకులు కొందరు అధికారులను తమ ఆధీనంతో పెట్టుకొని వ్యవసాయ భూములను సైతం అక్రమ లే అవుట్లుగా మార్చి, దాదాపు రూ.1000కోట్లు విలువైన భూములను అమ్ముకుంటూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని 'జనసేన'పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకటశేషయ్య ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కావలి పట్టణ ఉత్తర శివార్లలో ట్రంకు రోడ్డుకు–రైల్వే లైనుకు మధ్యన వైసిపి నాయకులు వేసిన లేఅవుట్లలో సర్వేనెంబర్ 656లో 4ఎకరాల పొనకావారిగుంట, 661లో 2ఎకరాల పంటకాలువ. 697లో 1.5ఎకరాల నీటిపారుదల శాఖకు చెందిన భూమి, 656–1, 2లలో 2ఎకరాలు అనాధీనం భూములను కబ్జా చేసినట్లు తెలిపారు. కావలి జెడ్పి గ్రౌండ్ తూర్పు హద్దు నుంచి, తుమ్మలపెంటరోడ్డు వెంబడి కొనదిన్నె వరకు ఉన్న మాగాణి భూమిని, నివాస భూమిగా మార్చి, అక్రమ లేఅవుట్లు వేశారని తెలిపారు. అందులో ఉన్న నీటి గుంతలను, వ్యవసాయ నీటిపారుదల కాలువలను, శ్మశానాలను, చెరువు కలుజు వాగులను కూడా కబ్జా చేశారని వివరించారు. ట్రంకురోడ్డు నుంచి తుమ్మలపెంట రోడ్డు, తాళ్లపాలెం చెరువు కలుజులో కలిసే సుమారు 50లింకులు వెడల్పుగల అడ్డకాలువను 10లింకులకు కుదించి వేశారని ఆరోపించారు. తుమ్మలపెంట రోడ్డులో సర్వే నెంబర్ 1263లో ఎ.2.63 సెంటిమీటర్ల విస్తీర్ణం గల కుమ్మరిగుంటను గతంలో ప్రభుత్వం సర్వే చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేయగా,

ఎంఎల్ఏ షాడోలు కంచెను తొలగించి, 30సెంట్ల భూమిని ఉంచగా, ఆ 30సెంట్లగుంటలో కూడా మట్టితోలి, గుంటను పూడ్చేస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 9వ వార్డు రాజీవ్‌నగర్ పంటకాలువ నుంచి, బిట్–2సర్వేనెంబర్ 1150లో ఒంటేరు వెంకటరమణమ్మకు 1 ఎకరా భూమి ఉండగా ఆ భూమి పారుదల కాలువకు దక్షిణంవైపు ఆనుకుని ఉన్న భూమి యజమానులైన రామిరెడ్డి సందీప్‌కుమార్‌రెడ్డి, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మునగాల మదన్‌మోహన్‌రెడ్డి సదరు భూమికి ఉన్న పారుదలకాలువ 27సెంట్లు భూమిని కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఇవేగాక, ట్రంకురోడ్డుకు మొదలుకుని, నేషనల్ హైవే వరకు అక్రమ లేఅవుట్లలోని పంటకాలువలు, డొంకలు, నీటిగుంటలు, శ్మశానాలు, నీటిపారుదల శాఖ వారి భూములు, అనాధీన భూములు వెరశి, రూ.1,000కోట్ల విలువైన భూములు కబ్జాదారులతో ప్రభుత్వ ఆదాయం లూటీ చేయబడిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విచారణ అధికారులతో సర్వేచేయించి, కబ్జాదారుల లూటీని అదుపుచేయాలని పేర్కొన్నారు.

## బచ్చుల అర్జునుడును పరామర్శించిన చంద్రబాబు

విజయవాడ విజయవాడలోని రమేష్ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడుని టీడీపీ అధినేత చంద్రబాబు పరామర్శించారు. మూడు రోజుల క్రితం బచ్చుల అర్జునుడు గుండెపోటుకు గురవడంతో ఆయనను కుటుంబ సభ్యులు రమేష్ ఆసుపత్రికి తరలిం చారు. నేడు చంద్రబాబు ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు వెంట టీడీపీ నేతలు దేవినేని ఉమ, కొనకళ్ల నారాయణ, బోండా ఉమ ఉన్నారు. బచ్చుల అర్జునుడు త్వరగా కోలుకోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చంద్రబాబు సూచించారు. బచ్చుల అర్జునుడు ఆరోగ్యం నిలకడగా ఉందని చంద్రబాబుకు వైద్యులు చెప్పారు.

# ఇంగ్లీషు మీడియం..ఛేంజ్ కు దరఖాస్తులు

విజయవాడ, జూలై 17, (న్యూస్ పల్స్)మారుతున్న పరిస్థితులు, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఏపిలోని విద్యాసంస్థలు పలు మార్పులకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటి వరకు కళాశాల్లో ఉన్న తెలుగు మీడియం కోర్సులను ఇక పై ఇంగ్లీషు మీడియంలో కొనసాగింపుకు మొగ్గు చూపుతున్నాయి. దీనితోపాటు విద్యార్థుల నుండి ఆదరణ లేని కోర్సులను ఉపసంహరించుకోవాలన్న ఆలోచనతో ఉన్నాయి. ఏపి అంతటా డిగ్రీ కోర్సుల్లో పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆమేరకు కళాశాలలు మీడియం మార్పు కోసం దరఖాస్తులు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం దీనికి సంబంధిచిన నోటిఫికేషన్ ను జారి చేసింది. ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ నేపథ్యంలో ఇప్పటి వరకు 555 డిగ్రీ కళాశాలలు మీడియం మార్పు కోసం ఉన్నత విద్యా మండలికి ధరఖాస్తు చేశాయి. ఏపిలో 154 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, 111 ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీలు, 1,022 అన్ ఎయిడెడ్ కళాశాలు ఉన్నాయి. సగానికి పైగా కళాశాలు ఇంకా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. ఇదిలా ఉంటే విద్యార్థుల నుండి ఆదరణ లేకపోవటం కారణంగా నిరుపయోగంగా ఉన్న కోర్సులను ఉపసంహరించుకుంటూ 111 కళాశాలు ధరఖాస్తు చేశాయి. వచ్చిన దరఖాస్తులపై ఉన్నత విద్యామండలి అధికారులు పరిశీలన జరిపి నిర్ణయం తీసుకోనున్నారు. మీడియం మార్పుకోసం కళాశాలు ప్రతిపాదనలు సమర్పించకుంటే ఇకపై కళాశాలకు కోర్సులను నిర్వహించుకునే వీలుండదు. ప్రభుత్వ నిర్ణయం, గ్రామీణ ప్రాంతంలో తెలుగు మీడియంలోనే చదివి వచ్చిన విద్యార్థులుకు ఇబ్బందికరంగా మారింది. ఈ విద్యాసంవత్సరం నుండి ఇంగ్లీష్ మీడియం అమలైతే వారంతా తప్పనిసరిగా ఇంగ్లీష్ మీడియంలోనే డిగ్రీ విద్యను అభ్యసించాల్సి ఉంటుంది

# లోకేష్ కోసం కుప్పం...



తిరుపతి, జూలై 17, (న్యూస్ పల్స్)గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి నారా లోకేష్ రాజకీయ భవిష్యత్ పూర్తిగా సందిగ్ధంలో పడింది. ఎంట్రీ ఇచ్చిన మొదటిసారే ఆయన ఓడిపోవడం పార్టీ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన రేపింది. ఇప్పుడు అదే సమస్య చంద్రబాబుకు పార్టీ కంటే పెద్ద తలనొప్పిగా మారిందనే చెప్పాలి. ఇక జగన్ ధాటికి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చి పడటంతో ఎలాగైనా లోకేష్ ను గెలిపించుకుని పార్టీ పగ్గాలు అప్పజెప్పాలనేది చంద్రబాబు నాయుడు ఐడియా. ఇక ఇప్పటికే మంగళగిరి వద్దనుకున్న లోకేష్ వచ్చే ఎన్నికల్లో వేరే నియోజకవర్గానికి మారాలని ఆలోచిస్తున్నారు. తనకు మంచి విజయావకాశాలు ఉండే వాటిపైన చాలా రకాల సర్వేలు చేసిన ఆయన.. ఏ నియోజకవర్గంలోనూ తనకు పట్టు లేదని తేలడంతో చంద్రబాబు చివరకు తన నియోజకవర్గమైన కుప్పంను ఇచ్చేయాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక పార్టీకి ఇప్పుడున్న సిట్టింగ్ స్థానాలను టీడీపీ ఎమ్మెల్యేలు వదులుకోకపోవడంతో వేరే ప్రత్యామ్నాయం లేక ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈసారి వచ్చే ఎన్నికల్లో కొడుకుకు కుప్పంను ఇచ్చేసి చంద్రబాబు వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. కాగా లోకేష్ కుప్పంలో కూడా గెలుస్తారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఇక్కడ ఎన్టీఆర్ అభిమానులు ఆయనకు దడ పుట్టిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుకే షాక్ ఇస్తూ జై ఎన్టీఆర్, సీఎం ఎన్టీఆర్ అనే జెండాలతో నినాదాలు కూడా చేస్తున్నారు. మరి లోకేష్ ధైర్యం చేస్తారా లేదా అన్నది చూడాలి.

# మూడు జిల్లాల్లో ఇబ్బందులేనా

గుంటూరు, జూలై 17, (న్యూస్ పల్స్)రానున్న ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే అన్ని పార్టీలూ సిద్ధమయ్యాయి. ఎన్నికలకు మూడేళ్లు ఉండగానే ప్రజల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. అధికార పార్టీ వైసీపీ అధినేత జగన్ సంక్షేమ పథకాలతో తనకు ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పరచుకుంటున్నారు. మరోవైపు చంద్రబాబు కూడా ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ వ్యతిరేకతను కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈసారి ఎన్నికలలో గతంలో మాదిరి వన్ సైడ్ విజయం సాధించాలన్నది జగన్ ప్రయత్నం. కానీ ఈసారి మూడు జిల్లాలు మాత్రం జగన్ కు ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి. ఇటీవల వైసీపీ జరిపించిన అంతర్గత సర్వేలోనూ ఈ మూడు జిల్లాల్లో పరిస్థితి బాగా లేదని నివేదిక అందింది. ప్రధానంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జగన్ పార్టీకి కొంత వ్యతిరేకత కనపడుతుందని తేలింది. ఇందుకు ప్రధాన కారణం రాజధాని అమరావతిని తరలించడమేనని, ఆ నిర్ణయం వల్లనే ఇక్కడ వైసీపీకి మైనస్ గా మారినట్లు తెలుస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు నిలిపివేయడం, మూడు రాజధానుల ఏర్పాటుకు ముందుకు వెళ్లడం కారణంగా ఈ మూడు జిల్లాల్లో భూముల ధరలు పూర్తిగా పడిపోయాయి. గతంలో అమరావతిని రాజధానిగా ప్రకటించిన వెంటనే గుంటూరు నుంచి ఏలూరు వరకూ భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో కొందరు తమ భూములను విక్రయించగా, మరికొందరు మాత్రం ఇంకా ధర పెరుగుతుందని అలాగే ఉంచారు. కానీ రాజధాని తరలింపుతో భూముల ధరల పడిపోయి ఇక్కడ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. దీనికి తోడు ఇక్కడ వ్యాపారాలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఉపాధి అవకాశాలు కరువయ్యాయి. రాజధాని రాకతో ఈ మూడు జిల్లాల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా సాధారణ ఎన్నికల్లో మాత్రం జగన్ పార్టీకి ఈ మూడు జిల్లాలు దెబ్బేస్తాయన్న టాక్ బలంగా వినపడుతుంది. దీంతో ఈ మూడు జిల్లాలపై రానున్న కాలంలో జగన్ ప్రత్యేక శ్రద్ధ పెడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సింహాచలంలో ఎవరి స్వాధీనంలో ఎంత

విశాఖపట్టణం, జూలై 17, (న్యూస్ పల్స్)సింహాచలం దేవస్థానం, మాన్సాస్ ఆస్తుల జాబితా నుంచి భూముల తొలగింపుపై చేపట్టిన విచారణ నివేదికకు పరిమితం కానుందా? మరో అడుగుముందుకేసి తొలగించబడిన భూముల స్థితిపై సమగ్ర సర్వే చేయించి చర్యలకు ప్రభుత్వం దిగుతుందా? అనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సింహాచలం దేవస్థానం భూముల వ్యవహారంపై ప్రభుత్వం విచారణాధికారిగా నియమించిన విశాఖపట్నం దేవాదాయదాయ, ధర్మదాయశాఖ డిప్యూటీ కమిషనర్ పుష్పవర్ధన్ ప్రాథమిక నివేదికను తయారు చేశారు. దేవాదాయ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ భ్రమరాంబతో కలిసి పుష్పవర్ధన్ తయారు చేసిన నివేదికలో 2016లో ఒకేసారి దాదాపు 700 ఎకరాలు సింహాచలం అప్పన్న భూములను జాబితా నుంచి తప్పించిన విషయం నిర్ధారించినట్లు తెలిసింది. నిషేధిత జాబితా 22(ఎ)/ సిని ఉల్లంఘించి రికార్డుల నుంచి తప్పించిన దేవస్థానం భూములు ఎవరిచేతుల్లో వున్నాయనేది తేలాలంటే సమగ్ర సర్వే చేయాల్సివుందని దేవాదాయశాఖాధికారులు అంటున్నారు. 700 ఎకరాల్లో అత్యధిక భాగం గత ప్రభుత్వ పెద్దల అనుయాయల చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో దేవస్థానం భూములు పొందిన వారిలో టిడిపి, అధికార పార్టీకి చెందిన కొంతమంది పెద్దలు, వీరి అనుయాయులున్నట్లు తెలుస్తోంది. తొలగించిన భూములతో కొంతమంది రియల్ఎస్టేట్ వ్యాపారం చేసుకొని వందల కోట్లు లబ్ధిపొందగా, మరికొందరు ఇళ్ల స్థలాల కింద మార్చుకొని అమ్ముకున్నారు. మరికొందరు అప్పన్న భూములు అప్పనంగా కొట్టేసి సాగుచేసుకుంటున్నట్లు దేవాదాయశాఖ వద్ద ప్రాథమిక సమాచారం వున్నట్లు సమాచారం. తొలగించిన భూములన్నీ పెద్దల చేతుల్లో వుండడంతో నోటీసులు జారీ చేసి స్వాధీనం చేసుకొనే సాహసం చేయలేకపోతున్నారు. 700 ఎకరాల్లో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల ముఖ్య అనుచరులు కొంతభూమిని దక్కించుకున్నారు. అప్పన్న భూములు దగ్గించుకున్న వారిని గుర్తించి, చర్యలకు ఉపక్రమించి స్వాధీనం చేసుకోవాలంటే ఆ భూముల వాస్తవ పరిస్థితిపై సర్వే చేపట్టాల్సివుంది.

ప్రస్తుత భూమి స్థితిపై సర్వే చేపడితే భూ వినియోగం, ఎవరిచేతుల్లో ఎంతభూముంది? ఎవరి చేతుల మీదుగా ఎవరి చేతుల్లోకి ఎంతభూమి చేతులు మారిందన్న విషయాలు బహిర్గతం కానున్నాయి. అయితే ప్రభుత్వం ఆ తరహా సర్వే చేపట్టే దిశగా ముందుకువెళ్తుందా? 700 ఎకరాలు తొలగించబడినట్లు నిర్ధారణయ్యిందని రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు, కేసులు, అందుకు సహకరించిన అధికారులపై చర్యల వరకే పరిమితమవుతుందా? అనేది వేచిచూడాల్సివుంది. రికార్డుల నుంచి తొలగించబడ్డ భూముల కథంతా బయటకు రావాలంటే సమగ్రసర్వే నిర్వహించి, ఎవరి స్వాధీనంలో ఎంత భూముంది? వారికి ఆ భూమి ఎలా సంక్రమించిందన్న నిజాలు బహిర్గతం చేసినప్పుడే ప్రభుత్వం చేపడుతున్న విచారణకు సార్ధకత వుంటుంది.

# వృద్ధురాలి హత్య కేసును 24 గంటల్లో చేధించిన పోలీసులు

## నిందితుల్లో ఒక జువైనల్ తో పాటు ముగ్గురు యువకుల ప్రమేయం

సబ్బవరంజూలై 17, (న్యూస్ పల్స్) విశాఖ జిల్లా సబ్బవరం మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీన పట్టపగలు ఒక వృద్ధురాలిని హత్య చేసిన సంఘటనలో 24 గంటలు గడవకముందే సబ్బవరం పోలీసులు పురోగతి సాధించారు ఈ సంఘటనకు సంబంధించి సబ్బవరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వి ఎస్ ఎస్ చంద్రశేఖర రావు మీడియా సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 14న పాత సబ్బవరం లో ఒంటరిగా జీవిస్తున్న ఒడిసెల అప్పల నరసమ్మ (70) హత్యకు గురైంది మృతురాలు కుమారుడు అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు విశాఖపట్నం నుంచి క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ ను రప్పించి సంఘటన స్థలంలో ఆధారాలు సేకరించారుదీంతో హత్యకు పాల్పడిన నలుగురు నిందితులను ఒక వ్యక్తికి చెందిన వస్తువు ఘటనా స్థలంలో పడిపోవడం తో దాని ఆధారంగా పోలీసులకు క్లూ లభించింది దీంతో హత్యకేసు దర్యాప్తులో వేగం పెంచిన పోలీసులు ఈ ఘటనలో పాల్గొన్న ఒక బాల నేరస్తుడు సహా ముగ్గురు నిందితులు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారుహత్యకు పాల్పడిన నిందితులను విచారించిన సమయంలో వారి నుంచి రాబట్టిన వివరాల ప్రకారం ఈనెల14వ తేదీన సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో సబ్బవరం పాత రిజిస్టర్ఆఫీసు సమీపంలో ఒంటరిగా జీవిస్తున్న ఒడిసెల అప్పల నరసమ్మ అనే వృద్ధురాలు వద్ద బంగారు నగలు, డబ్బు అధికంగా ఉంటాయనే ఉద్దేశం తో నలుగురు నిందితులు పథకం రూపొందించారు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం రెండు మోటార్ సైకిల్ పై వచ్చిన నలుగురు నిందితులు ఆ వాహనాలను రైవాడ కాలువ వద్ద పార్క్ చేసి పెట్టారు తమ వెంట తెచ్చుకున్న బ్లాక్ ఆయిల్ స్ప్రేయ్ ను వృద్ధురాలి ముఖంపై చల్లారు. దీంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది ఆ సమయంలో ఆమె ఒంటి మీద ఉన్న బంగారు నగలు, బీరువాలో ఉన్న మరికొన్ని నగలను అగంతకులు మూటకట్టుకుని తిరిగి వెళ్ళే సమయంలో వృద్ధురాలికి తెలివి రావడంతో గుర్తు పడుతుందనే ఉద్దేశం తో చీర కొంగు మెడకు ఉరి బిగించి చంపేశారు తర్వాత తమ,తమ

మోటార్ సైకిల్ల పై పరారయ్యారు. సంఘటన స్థలంలో లభించిన ఆధారాలను క్లూస్ టీమ్ ఇచ్చిన సహకారంతో నిందితులు నలుగురు నీ పైదివాడ అగ్రహారం వద్ద అనుమానా స్పదంగా తిరగడంతో అరెస్టు చేశామన్నారు పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒక జువైనల్ సహా, గవర సాయి అక్షయ్ (21) వంగలి, కిల్లంపల్లి గణేష్ (21), జెట్టి శివ గణేష్ కుమార్ (27), లు ఉన్నట్లు సీఐ చంద్రశేఖర్ రావు తెలిపారు నిందితుల ను అనకాపల్లి కోర్టులో శుక్రవారం హాజరు పరిచినట్లు పేర్కొన్నారునిందితులు అపహరించిన బంగారు నగలు 16.7 గ్రాములు బంగారం ఉండగా మిగిలిన గిల్టు నగలను పోలీసులు పేర్కొన్నారు.

# ఆగస్టు 17ను దళితుల ఆత్మగౌరవ దినంగా ప్రకటించాలి

## దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్

నెల్లూరు కారంచేడు రుదిర క్షేత్రం 36 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కారంచేడు ఘటన లో దళితుల వీర మరణం గుర్తుగా దళిత పోరాటాలు కొనసాగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ భవన్లో లో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా కారంచేడులో 36 సంవత్సరాల క్రితం దళితులు త్రాగు నీటిని ఉపయోగించే చెరువులో అగ్రవర్ణాలు తమకు చెందిన పశువులను కడగడం సరికాదని అడ్డుకున్న దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడి దాడి మరిచిపో లేదన్నారు. ఆ దాడిలో లో ఏడు గురు దళితులు అక్కడికక్కడే మృతి చెందగా, సుమారు 50 మందికి పైగా వివిధ రకాల అంగవైకల్యం పొందారని పేర్కొన్నారు. నాటి నుండి దళితులలో చైతన్య వచ్చి దళిత సంఘాలన్నీ దళిత మహాసభ ఆవిర్భావం గా ఏర్పడి తద్వారా అనేక పోరాటాలు ఉద్యమాలు కొనసాగించడం జరుగుతుందిన్నారు. చుండూరు కారంచేడు ఉద్యమాల ఫలితంగా 1989లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సాధించడం జరిగిందని పేర్కొన్నారు. దళితులపై దాడులు, అవమానాలు, అఘాయిత్యాలు రూపుమాపాలి అంటే తప్పనిసరిగా దళితులు రాజకీయ అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 21 సంవత్సరం నిండిన ప్రతి దళిత యువతీ యువకులు తమ బాధ్యతగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు అనే ఆయుధంతో రాజ్యాధికారం సాధించే దిశగా యువత లక్ష్యసాధన కలిగి ఉండాలన్నారు.

ఈ సందర్భంగా తొలుత అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ కల్పించిన హక్కులతో రాజకీయ రాజ్యాధికారం సాధించేందుకు దళితులంతా ఏకం కావాలని కోరారు. అనంతరం నూరు కారంచేడు ఘటన లో అమరులైన 7 మంది దళిత వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు దళిత బాబు, బాల చెన్నయ్య, అరవ పూర్ణ ప్రకాష్, పల్లం ఎంకయ్య, జీవి కృష్ణయ్య, కే కృష్ణ ప్రసాద్, ఎల్లసిరి దేవా, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు కమలా నెహ్రూ కాలేజీ

హైదరాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్) ఆసియాలోనే మొట్టమొదటి మహిళా పాలిటెక్నిక్? కాలేజీ అది. ఎందరో పేద అమ్మాయిలకు విద్యాబుద్ధులు చెప్పి.. ఉన్నత శిఖరాలకు చేర్చిన 60 ఏండ్ల ఘన చరిత్ర దాని సొంతం. ఆ కాలేజీని ఇప్పుడు అడుగడుగునా కష్టాలు వెంటాడుతున్నాయి. ఫ్యాకల్టీ కొరత, జీతాలకు నిధులు లేకపోవడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆ ఎయిడెడ్? డిప్లొమా కాలేజీని ప్రైవేట్? ఇంజనీరింగ్? కాలేజీగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే హైదరాబాద్? నాంపల్లి ఎగ్జిబిషన్? గ్రౌండ్?లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ మహిళా కాలేజీ. దీన్ని ప్రైవేట్?? కాలేజీగా మారిస్తే ఎందరో పేద బాలికలకు పాలిటెక్నిక్? విద్య దూరం అవుతుందని, పూర్వ విద్యార్థులు వాపోతున్నారు. గ్రామీణ, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అమ్మాయిలకు సాంకేతికతతో కూడిన చదువును అందించాలని, వారికి సమాన అవకాశాలను కల్పించాలని 1961లో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఒక కాలేజీని నిర్మించాలని అనుకున్నారు. ఇందుకోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఐదెకరాల భూమిని కేటాయించారు. అలా 1962లో జవహర్ లాల్ నెహ్రూ తన భార్య కమలా నెహ్రూ పేరు మీద పాలిటెక్నిక్ కాలేజీకి శంకుస్థాపన చేశారు. సువిశాల స్థలంలో నిర్మించిన ఈ కాలేజీని 1966లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభించారు. ప్రభుత్వ భూమిలో, ప్రభుత్వం నిర్మించిన బిల్డింగ్ లో నడుస్తున్న ఈ కాలేజీ నిర్వహణను నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ చూసుకుంటోంది. సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్ నుంచి వస్తున్న నిధులతో దీన్ని కొనసాగిస్తున్నారు. 60 ఏండ్లుగా మంచిగానే నడిచిన కాలేజీకి గతేడాది నుంచి కష్టాలు మొదలయ్యాయి. 115 పోస్టులకు 34 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. అందులో 56 టీచింగ్ స్టాఫ్ పోస్టుల్లో కేవలం తొమ్మిది మంది లెక్చరర్లు, ఒక ప్రిన్సిపల్ మాత్రమే ఉన్నారు. చాలా ఏండ్లుగా 39 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లతో క్లాసులు చెప్పిస్తున్నారు. గతేడాది వరకు రాష్ట్ర ప్రభుత్వమే కాంట్రాక్ట్ లెక్చరర్లకు జీతాలు ఇచ్చింది. అయితే ఈ ఏడాది నుంచి చెల్లించలేమని చెప్పేసింది. దీంతో తాము కూడా ఆ ఆర్థిక భారాన్ని భరించలేమని ఎగ్జిబిషన్? సొసైటీ చేతులెత్తేసింది. ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీగా అప్ డేట్ చేయాలని నిర్ణయించింది. తరగతి తర్వాత ఇంటర్తో పాటు పాలిటెక్నిక్ చేసే చాన్స్ ఉంటుంది. టెక్నికల్ కోర్సులు చేసి, ఆయా రంగాల్లోకి వెళ్లాలనుకునే వారికి పాలిటెక్నిక్ బెస్ట్ ఆప్షన్. ఈ మూడేండ్ల డిప్లొమా కోర్స్ కంప్లీట్ చేసి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందొచ్చు. లేదా ఈ-సెట్ ద్వారా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో జాయిన్ అవ్వొచ్చు. ఇలాంటి అవకాశం ఉండటంతో చాలామంది అమ్మాయిలు పాలిటెక్నిక్ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఏటా కమలా నెహ్రూ కాలేజీలో 380 మందికి పైగా అడ్మిషన్లు పొందుతుంటారు. అన్నీ కోర్సులు కలిపి 1,100 నుంచి 1,300 మంది వరకు చదువుతున్నారు. ఇందులో 90 శాతానికి పైగా నిరుపేద, గ్రామీణ స్టూడెంట్లే ఉన్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. ఈ ఏడాది అడ్మిషన్లు నిలిపివేయాలని ఎగ్జిబిషన్ సొసైటీ ప్రభుత్వానికి లెటర్? రాసింది. ఈ కాలేజీలో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, సివిల్స్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి కోర్సులు ఉన్నాయి. ఇవన్నీ మార్కెట్లో డిమాండ్ ఉన్నవే. అందుకే చాలామంది ఈ కాలేజీలో సీటు కోసం ప్రయత్నిస్తుంటారు. ఇక్కడ చదివిన వారెందరో మంచి ఉద్యోగాలు సంపాదించారు. అయితే సొసైటీ ఈ కాలేజీని విమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీగా మార్చేందుకు ప్రయత్నిస్తోంది. జీహెచ్ఎంసీ టాక్స్లు, కరెంట్ బిల్లులు, అన్ ఎయిడెడ్ స్టాఫ్ జీతాలు వంటివి కట్టలేకపోతున్నామని ఎగ్జిబిషన్ సొసైటీ చెప్తోంది. తాము 19 ఇన్?స్టిట్యూట్స్ కు సపోర్ట్ ఇస్తున్నామని, కానీ ఇప్పుడు ఫండ్స్ లేకపోవడం వల్ల ఆర్థికంగా కష్టాల్లో ఉన్నామని అంటోంది. డిప్లొమా కోర్సులు కంటిన్యూ చేయడానికి టీచింగ్ ఫ్యాకల్టీని నియమించాలని కోరుతూ గవర్నమెంట్ కు పదుల సంఖ్యలో లెటర్లు రాశామని, విద్యాశాఖ మంత్రిని కలిసి మెమొరాండం ఇచ్చామని కమలా నెహ్రూ కాలేజీ చైర్మన్ గంగాధర్ అన్నారు.

# రోడ్డు లేక వైయస్సార్ సిపి నాయకులచొరవతో గ్రామస్తులంతా కలిసి రోడ్డు కోసం శ్రమదానం

విశాఖపట్నం జూలై 17, (న్యూస్ పల్స్) అరకులోయ మండలంలోనిపద్మాపురం పంచాయతీఎండపల్లి వలసగ్రామ సమీప మెయిన్ రోడ్డునుండిగ్రామ ఊరి చివర ఉన్న కాలనీలో సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నారు ఇంటికివెళ్లడానికి కాలనీవాసులు చాలా ఇబ్బంది పడేవారు. వర్షం పడితే అడుగు వేయలేని పరిస్థితి వ్యవసాయ భూములు ఉన్నాయి కానీ ట్రాక్టర్ కూడా వెళ్లలేని పరిస్థితి. పండించే పంటలు. నిత్యావసర సరుకులు కొనుక్కోవాలన్నా అనారోగ్యంతో ఎవరికైనాఆసుపత్రికి తీసుకెళ్లాలన. ఆటో గాని. అంబులెన్స్. కూడావెళ్ళలేని పరిస్థితిరోడ్డు అవకాశం లేనందునగ్రామస్తులు చాలా ఇబ్బంది పడేవారుకాలని నుండి మెయిన్ రోడ్డు వచ్చే వరకుకష్టతరంగా ఉండేది. వారి యొక్క బాధని చూసివైఎస్సార్సీపీ మండల నాయకులు పెట్టెలి. శుంక్ర. అలాగేమాజీ వైస్ సర్పంచ్. వార్డు సభ్యులు యాసీన్. చొరవ తీసుకుని. గ్రామస్తులతో కలిసిమెయిన్ రోడ్ నుండి కాలనీ వరకు. శ్రమదానంతోరోడ్డు వేయడం జరిగిందని వార్డుసభ్యులు. యాసీన్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులను. కాలనీవాసులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాలనీవాసులు. వైయస్సార్ సిపి నాయకులుస్థానికులుమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్గా తిరిగి వైవీ సుబ్బారెడ్డి

అమరావతి జూలై 17 టీటీడీ చైర్మన్గా వైవీ సుబ్బారెడ్డినే తిరిగి కొనసాగనున్నారు. పలు కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లను జగన్ సర్కార్ ప్రకటించింది. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముఖంగా జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీడీ విషయం గురించి ప్రస్తావించిన ఆయన.. సుబ్బారెడ్డినే మరో రెండున్నరేళ్ల పాటు కొనసాగిస్తున్నట్లు సజ్జల ప్రకటించారు. కాగా.. జోడు పదవులకు ఈసారి జగన్ సర్కార్ బ్రేక్ వేసింది. ఇవాళ ప్రకటించిన పదవుల్లో మహిళలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. మొత్తం 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పోస్టులను ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వైవీకి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు.

# కొత్త జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని నిరసన దీక్ష

నంద్యాల జూలై 17రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ కాకుండా రాష్ట్రంలో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తూ క్రొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ నిరసన దీక్షలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. హుస్సేన్ భాష,పట్టణ కార్యదర్శి శివ,పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మహమ్మద్ రఫి,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రమణ,ఏఐఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సురేష్,పివైల్ నాయకులు నవీన్,నాయకులు సాయి,వాసు,అజీస్ తదితరులు దీక్షల్లో కూర్చున్నారు. ఈ దీక్షలను డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు టి. రమేష్ కుమార్,సిపిఐ జిల్లా నాయకులు బాబా పక్రుద్దీన్, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు శంకర్ ప్రారంభించారు.

# ఆసుపత్రి భూముల్లో మందులు

తిరుపతిజూలై 17 తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో భూమిలో భారీగా మందులు పాతిపెట్టడం పై సిపిఐ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 50 లక్షల విలువైన మందులను వాహనాల్లో తరలించి కూచి పెట్టాల్సిన అవసరం ఏముందని సిపిఎం నేత మురళి ప్రశ్నించారు .ఈ రోజు మీడియా సమక్షంలో పాతి పెట్టిన చోట తిరిగి గొయ్యి తవ్వి మందుల ను బయటకు తీశారు. అందులో కాలం చెల్లిన మందులతోపాటు ఇంకా ఏడాదికిపైగా వ్యాలిడిటీ మందులు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే జిల్లాకలెక్టర్, వైద్యాధికారి కి ఫిర్యాదు చేశామని తెలిపారు .దీనిపై విచారణ జరుపుతామన్నారని అన్నారు. మందుల గూర్చిన అంశంపై ప్రశ్నించినందుకు ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేశారని అన్నారు. అసలే మందుల కొరత తో ప్రజలు అల్లాడుతుంటే 50 లక్షల విలువైన మందులను పూడ్చి పెట్టడం వెనుక రహస్యం పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు

# మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

రాజమండ్రి జూలై 17తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రం శంఖవరం గ్రామంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులచే నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ లు ఆవిష్కరించారు,అనంతరం గ్రామములో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను మంత్రుల చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిపించారు..ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ నాయకుల చరిత్రను మర్చిపోకూడదని నిరంతరం వారి సేవలను స్మరించుకుంటూ ఉండాలని తెలిపారు కరోనా సంక్షోభం వలన దేశములో రాష్ట్రాలన్నీ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆములు పరిచిన ఘనత ముఖ్యమంత్రి దని తెలిపారు. రాష్ట్రములో అగ్రవర్ణాల లో వెనుకబడిన వారికి అండగా జగన్మోహన్ రెడ్డి ఈడబ్ల్యూ ఎస్ ద్వారా వెనుకబడిన అగ్రవర్ణాల ప్రజలకు మేలు చేకూరనుందని తెలిపారు. శంకవరం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు,నియోజకవర్గ పరిధిలోని పలువురు మంత్రులను శాసనసభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, కురసాల కన్నబాబు,పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,బదిరెడ్డి గోవింద్,మండల స్థాయి అధికారులు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘసభ్యులు వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న అలయం భూముల విషయం తెలియదు

విజయనగరం జూలై 17 మాన్సస్ మాజీ చైర్మన్, మాజీ మంత్రి దివంగత ఆనంద గజపతిరాజు జన్మదినం సందర్భంగా ఆయన సమాధి వద్ద కుటుంబ సభ్యులు సుధా, ఊర్మిళ గజపతిరాజు నివాళులర్పించారు. ఊర్మిళ గజపతిరాజు మాట్లాడుతూ సింహాచలం భూముల వ్యవహారం విషయంలో ఏం జరుగుతుందో తెలియదు. నేను కూడా అందరిలానే జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నాను. మాన్సస్ ట్రస్ట్ వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలోనే ఉంది. ఈ వ్యవహారం ముగింపు కోసం అందరి మాదిరిగానే తానూ ఎదురుచూస్తున్నాను. మాన్సస్ సంస్థలో తన తండ్రి చైర్మన్ గా ఉన్న సమయంలో ఆడిట్ జరిగినట్లు సమాచారం ఉంది. ఆయన తర్వాత ఎం జరిగిందో తెలియదని అన్నారు.

# ఉర్దూ కాలేజి కొరకు స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



నంద్యాల జులై 17 :: ( విభారె న్యూస్) :: జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) ఎస్ రామ సుందర్ రెడ్డి ఉర్దూ పాఠశాల కొరకు స్థలాన్ని పరిశీలించారు. శనివారం జాయింట్ కలెక్టర్, నంద్యాల సబ్ కలెక్టర్ చహత్ బాజ్ పాయ్, నంద్యాల తహసిల్దార్ రవికుమార్ లతో కలిసి ఉర్దూ కాలేజ్ నిర్మాణం కొరకు రాయమల్లు పురం గ్రామసమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) ఎస్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామ సమీపంలో ఉర్దూకాలేజీ నిర్మాణం కొరకు ప్రపోజల్ పంపి ఉన్నందున ఈరోజు ఈ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.నివీరి వెంట ఆర్ ఐ విజయ్ శేఖర్ మండల సర్వే నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## V3 న్యూస్ ప్రతినిధి కథనానికి స్పందన

చాగలమర్రి జూలై 17 ( విభారె న్యూస్) :: కర్నూల్ జిల్లా చాగలమర్రి గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన వారి కష్టాలను తెలియజేస్తూ జ3 న్యూస్ ఛానల్ లో వచ్చిన ఈ కథనానికి స్పందించిన స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు . V3 న్యూస్ ప్రతినిధి వల్లంకొండు సాయి అభ్యర్థన మేరకు బర్డ్స్ సేవా సంస్థ వారు స్థానిక చాగలమర్రి గ్రామంలోని మల్లెవేముల రస్తా లో వుండే నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు , మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే కులూరు రస్తా లో వుండే నిరుపేద కుటుంబాలకు కూడా నిత్యవసర వస్తువులు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో v3 న్యూస్ ప్రతినిధి వల్లం కొండు సాయి, బర్డ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ కో ఆర్డినేటర్ : భాస్కర్ , దేవదానం , చంద్ర తదితరులు పాల్గొన్నారు .



# మళ్లీ టీటీడీ ఛైర్మన్ గా వైవీ...

విజయవాడ, జూలై 17,( విభారె) మరోమారు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి నియమితులయ్యారు. టీటీడీ చైర్మన్‌గా ఆయన్ను తిరిగి కొనసాగిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. శుక్రవారం పలు కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లను జగన్ సర్కార్ ప్రకటించింది. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముఖంగా జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీడీ విషయం గురించి ప్రస్తావించిన ఆయన.. సుబ్బారెడ్డినే మరో రెండున్నరేళ్ల పాటు కొనసాగిస్తున్నట్లు సజ్జల ప్రకటించారు.ఇదిలావుంటే, ఆయన ఒకటి తలిస్తే మరోకటి అయ్యినట్లుగా ఉంది పరిస్థితి. టీటీడీ ఛైర్మన్‌గా తిరిగి కొనసాగేందుకు ఆయన సుముఖంగా లేరని గతంలో ప్రచారం జరిగింది. తనను నమ్ముకున్నోళ్లకి ఏమీ చేయలేకపోయానని.. ప్రత్యక్ష రాజకీయాల్లో కీలకంగా మారాలని కోరుకుంటున్నట్లు వైవీ సుబ్బారెడ్డి కూడా ఇటీవల తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆ విషయం సీఎం జగన్‌కు వివరించానని కూడా చెప్పారు. అయితే, ముఖ్యమంత్రి ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానన్నారు. దీంతో ఆయన వైసీపీలో కీలక బాధ్యతలు చేపట్టబోతున్నారన్న ప్రచారం కూడా సాగింది. ఇవన్నింటికి చెక్ పెడుతూ.. తాజాగా జగన్ సర్కార్ ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో సుబ్బారెడ్డి పేరు ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది.అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఒంగోలు ఎంపీ సీటును వైవీ సుబ్బారెడ్డి కష్టంగానే వదులుకున్నారు. సీఎం జగన్ మాట మేరకు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి లోక్‌సభ సీటును వైవీ త్యాగం చేయకతప్పలేదు. ఆ తర్వాత సీఎం జగన్ ఆయన్ను టీటీడీ ఛైర్మన్‌గా నియమించడంతో ఆ పదవిలో కొనసాగుతూ వచ్చారు. తాజాగా ఆ పదవీ కాలం ముగియడంతో వాట్ నెక్ట్స్ అన్న చర్చ కొనసాగింది. నిజానికి వైవీ సుబ్బారెడ్డి కోరుకుని ఉంటే టీటీడీ ఛైర్మన్ పదవి ఆయనకు రెన్యువల్ వెంటనే అయ్యిపోయేది. అయితే, ఆ పదవిలో కొనసాగడం కంటే క్రియాశీలక రాజకీయాల్లో ఉండటానికే వైవీ సుబ్బారెడ్డి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ సీటు లేదా మంత్రి పదవిని వైవీ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ, అనూహ్యంగా మరోమారు టీటీడీ ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డిని నియమించడం హాట్ టాపిక్‌గా మారింది. ఛైర్మన్‌గా మరో రెండున్నరేళ్లు ఆయనే కొనసాగనున్నారు.మరోవైపు కొందరు ఎమ్మెల్యేలకు ఇచ్చిన అదనపు పదవుల రద్దు నిర్ణయం తీసుకున్న సీఎం జగన్.. ఎవరికీ కూడా కార్పొరేసన్, చైర్మన్ పదవులకు అవకాశం ఇవ్వలేదు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కోర్పొరేషన్ చైర్మన్ పదవుల్లో భారీగా కేటాయింపులు జరిపారు.

# జులై 21న నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఛత్రస్థాపనోత్సవం

తిరుమల,మా ప్రతినిధి,జూలై 17, ( విభారె) నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత జులై 21వ తేదీ బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం నిర్వహించి, అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏడాదికోసారి ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.పురాణ ప్రాశస్త్యం తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా శ్రావణ శుద్ధ ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఛత్రస్థాపనోత్సవాన్ని టిటిడి కొన్ని వందల సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నారాయణగిరిలోని శ్రీవారి పాదాలకు తిరుమంజనం నిర్వహించేందుకు ఆలయంలోని బంగారు బావి నుండి తీర్థాన్ని తీసుకుంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో రెండవ గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యానికి ప్రసాదాలు సిద్ధం చేసుకుంటారు. రంగనాయకుల మండపం నుండి గొడుగులతో మంగళవాయిద్యాల నడుమ మహాప్రదక్షిణంగా మేదరమిట్ట చేరుకుంటారు. అక్కడినుండి నారాయణగిరి శిఖరం చేరుకుని శ్రీవారి పాదాలకు బంగారుబావి నుండి తెచ్చిన తీర్థంతో తిరుమంజనం నిర్వహించి, అలంకారం, పూజ, నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించి, శ్రీవారి పాదాల చెంత గొడుగును ప్రతిష్టించి, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు.

## 172 ఉత్తర్వుల అమలుపై పునరాలోచన చేయాలి ఎస్టియు

పత్తికొండ 172 ఉత్తర్వుల అమలుపై పునరాలోచన చేయాలని, నూతన విద్యా విధానానికి సంబందించిన లోపాలను సవరించాలని,ప్రాధమిక పాఠశాలలను అదేవిధంగా కొనసాగించాలని స్థానిక ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్టియుఏపి పత్తికొండ మండల శాఖ జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే శ్రీదేవి కి ప్రాతినిధ్యం వహిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఇప్పుడున్న విద్యావిధానాన్ని కొనసాగిస్తూ, పూర్వ ప్రాధమిక విద్యను విలీనం చేయడానికి స్వాగతిస్తామన్నారు. ప్రాధమిక పాఠశాలలను విభజించి 3,4,5 తరగతులను మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో కలపడం సమంజసంగా లేదని ఎమ్మెల్యే కు వివరించారు. చిన్నపిల్లలు మూడు కిలోమీటర్లు దూరం వెళ్లి ఎలా చదువుకుంటారని వారు ఎమ్మెల్యే కు వివరించారు. ఇలా నూతన విద్యావిధానం (న్యూ ఎడ్యుకేషన్ పాలసీ) సంబందించిన ఉత్తర్వులను అమలు చేసే ముందు మరొక్కసారి పునరాలోచించాలని ఎమ్మెల్యే కు విన్నవించారు. ప్రత్యేక దృష్టి సారించి 172 ప్రభుత్వ ఉత్తర్వుల

అమలు పై పునరాలోచించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఎస్టియు ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, బలరాముడు, ఆర్థిక కార్యదర్శి వెంకట్రాముడు, నాయకులు రాతన పెద్దప్ప , మారుతి, నాగరాజు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా పేర్నాటి సుస్మిత

నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన నేత పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు,జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర సందర్భంగా గూడూరు సభ విజయవంతంలో కీలకపాత్ర పోషించారు. అంతేకాకుండా పార్టీ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.వైసీపీతో పాటు పేర్నాటి చారిటబుల్ ట్రస్ట్ తో కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ కోసం ప్రతిపక్ష పార్టీ హోదాలో ఎన్నో ఉద్యమాలు చేపట్టారు.ఇలా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సేవలను గుర్తించిన అధిష్టానం, రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి ఇవ్వడానికి సిద్ధం అయ్యింది.అయితే చివరి నిమిషంలో నెల్లూరు జిల్లాలో మహిళ కోటా క్రింద పదవి ఇవ్వాలి అని అధిష్టానం భావించి, పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి తో చర్చించి చివరకు ఆయన సతీమణి పేర్నాటి సుస్మిత కు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా ప్రకటించారు.చివరి వరకు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా అవుతారు అని భావించిన ఫలితంగా దక్కలేదు.అయినా కూడా పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి అధిష్టానం మాట శిరోధార్యం గా భావించారు,దింతో పేర్నాటి అభిమానులు, వైసిపి నేతలు,కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ప్రముఖులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నారు.

## యువత ఉపాధి అవకాశాలు ఎంచుకోవడం అభినందనీయం

కడప జులై 17కడప నగరము లో శనివారం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సెలూన్ ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా సెలూన్ ప్రొప్రైటర్ వివేక్ మాట్లాడుతూ పిల్లలకు యువకులకు పెద్దలకు ఆకర్షించే విధంగా అన్ని రకాల మోడల్స్ సెలూన్ చేపట్టిందన్నారు మా సెలూన్ నందు ఫేషియల్స్ పెడిక్యూర్ మానిక్యూర్ మొదలైన అటువంటివి చేయబడును అన్నారు. ఈ కార్యక్రమం రామ్ వీరయ్య సుబ్బరాయుడు శివ పుల్లారెడ్డి జై పుత్రుడు శ్రీను మిత్ర బృందం పాల్గొన్నారు

## జూలై 19 నుండి 21వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జ్యేష్టాభిషేకం

తిరుపతి, జూలై 17, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 19 నుండి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్టాభిషేకం జరుగనుంది. ప్రతి ఆషాఢ మాసంలో జ్యేష్టా నక్షత్రం నుంచి తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారికి జ్యేష్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కరోనా వైరస్ వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా ఈ ఉత్సవాలను ఆలయంలోపల ఏకాంతంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూలై 19న కవచాధివాసం, జూలై 20న కవచ ప్రతిష్ఠ, జూలై 21న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో శతకలశ స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆ తరువాత మహాశాంతి హోమం, సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లను ఆలయంలో విమాన ప్రాకారం చుట్టూ ఊరేగింపు చేపడతారు.

# అనుష్క సినిమా సౌండింగ్ లేదేంటి..?



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి – యువ హీరో నవీన్ పోలిశెట్టి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కనుందని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దక్షిణాది అగ్ర కథానాయికగా వెలుగొందిన స్వీటీ.. స్టార్ హీరోతో కాకుండా కుర్ర హీరోతో జత కట్టడం ఏంటని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ‹రారా కృష్ణయ్య› ఫేమ్ మహేష్ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని రూపొందించడానికి సిద్ధమయ్యారు.వయసులో తన కంటే పెద్దదైన ఓ మహిళ ప్రేమలో పడే కుర్రాడి కథాంశంతో రొమాంటిక్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని టాక్ వచ్చింది. అంతేకాదు ఇద్దరి పేర్లు కలిసొచ్చేలా ‹‹మిస్ శెట్టి – మిస్టర్ పోలిశెట్టి›› అనే టైటిల్ కూడా ప్రచారంలోకి వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన మరికొన్ని రోజుల్లో రానుందని చెప్పుకున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కకుండానే ఆగిపోయిందని ఫిలిం సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ లోనే సెట్స్ పైకి తీసుకెళ్లాలని మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే కోవిడ్ సెకండ్ వేవ్ వచ్చి బ్రేక్ వేసింది. ఇప్పుడు షూటింగులన్నీ యధావిధిగా జరుగుతుండటంతో జూన్ చివరి వారం నుంచి అనుష్క శెట్టి – నవీన్ పోలిశెట్టి సినిమా ప్రారంభమయ్యే అవకాశం ఉందని న్యూస్ వచ్చింది. కానీ ఇప్పుడు మాత్రం ఈ ప్రాజెక్ట్ విషయంలో మేకర్స్ పునరాలోచనలో పడ్డారట.అందుకే ఇప్పటివరకు సినిమాని అధికారికంగా ప్రకటించలేదని.. షూటింగ్ స్టార్ట్ చేయలేదని టాక్. దీనికి కారణాలు ఎంతో తెలియనప్పటికీ ప్రస్తుతానికైతే ఈ చిత్రాన్ని హోల్డ్ లో పెట్టారని అంటున్నారు. ఇందులో నిజమెంతో ఇంకొన్ని రోజుల్లో తెలియనుంది. కాగా ‹అరుంధతి› ‹బాహుబలి› ‹రుద్రమదేవి› ‹భాగమతి› వంటి సినిమాలతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న అనుష్క.. చివరిగా 'నిశ్శబ్దంవ సినిమాలో కనిపించింది. ఓటీటీలో విడుదలైన ఈ రిజల్ట్ తో నిశబ్దంగా ఉంటూ వస్తున్న అనుష్క శెట్టి.. మరో చిత్రాన్ని అనౌన్స్ చేయలేదు.మరోవైపు ‹ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ› సినిమాతో హీరోగా మారి హిట్ అందుకున్న నవీన్ పోలిశెట్టి.. ఈ ఏడాది ప్రారంభంలో ‹జాతిరత్నాలు› వంటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం మూడు సినిమాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని.. అవి కూడా పెద్ద నిర్మాణ సంస్థల్లో అని.. త్వరలోనే వెల్లడిస్తానని నవీన్ తెలిపారు.

# ముంబైలో సొంతిల్లు కొనుక్కున్న సౌత్ స్టార్లు

నెమ్మదిగా సౌత్ స్టార్లు బొంబాయిలో ఇల్లు కొనుక్కుని అక్కడా తమకంటూ ఒక అడ్డాను రెడీ చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ముంబై బ్యూటీ తమన్నా కు ఫేజ్ 3 సెలబ్స్ నివాసం ఉండే ఖరీదైన ఏరియాలో సొంత ఇల్లు ఉంది. తన తల్లిదండ్రులు కుటుంబంతో అక్కడే నివశిస్తుంది. ముంబై నుంచే చెన్నయ్ హైదరాబాద్ లను ఆపరేట్ చేయడం తమన్నా స్టైల్.ఇటీవలే రామ్ చరణ్ తన బిజినెస్ వ్యవహారాలు చక్కబెట్టుకునేందుకు ముంబై వెళితే ఇల్లు కావాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా కాస్ట్ లీ ఏరియా ఖర్ లో సముద్ర-ఫేసింగ్ వ్యూలో అద్భుతమైన అపార్ట్ మెంట్ ని కొనుక్కున్నారు.



లాంచింగ్ కూడా జరిగింది. 2015లోనే బన్ని ఒక పోష్ ఏరియాలో 2 బీహెచ్ కే అపార్ట్ మెంట్ కొన్నారు. పది రోజుల్లో రెనోవేషన్ చేయించారని కథనాలొచ్చాయి. ఇక కాజల్ అగర్వాల్ ముంబైలో సెటిల్డ్ హీరోయిన్. తన భర్తతో కలిసి ఇటీవల ఒక కొత్త ఇంటిలో ప్రవేశించిన సంగతి తెలిసిందే.ఇక ఇటీవల వరుసగా హిందీ చిత్రాలతో బిజీ అయిపోయిన రష్మిక మందన ముంబైలోని ఒక ఇంటిని సొంతం చేసుకోవాలనుకుందిట. ఇటీవల ఈ బ్యూటీ ఓ అపార్ట్ మెంట్ లోకి వెళ్లింది. కానీ అది అద్దె ఇల్లు మాత్రమే. కానీ అలా ఉండడం తనకు నచ్చడం లేదు. అందుకే రష్మిక ఇప్పుడు ముంబైలో ఇల్లు కొనాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిషన్ మజ్ను- గుడ్ బాయ్ లాంటి చిత్రాలతో పాటు మరో మూడు హిందీ చిత్రాలకు రష్మిక సంతకాలు చేసి స్పీడ్ మీద ఉంది. అందుకే వేగంగా ఇల్లు కొనుక్కుని ముంబైలో సెటిలవ్వాలని భావిస్తోంది. అలా చేస్తే స్టార్ హొటల్ లో ఇన్ సెక్యూర్డ్ గా బస చేయాల్సిన అవసరం ఉండదు. రాశీ ఖన్నా సహా పలువురు సౌత్ లో పాపులరైన కథానాయికలు .. పలువురు టాప్ రేంజ్ యాంకర్లు ముంబైలో రియల్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టారని ఇంతకుముందు కథనాలు రావడం సంచలనమైంది.ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమంటే చాలామంది స్టార్లు తమకు వచ్చే ఆదాయాన్ని తెలివిగా అపార్ట్ మెంట్ లు విల్లాలు భారీ భవంతులపై ఇన్వెస్ట్ చేస్తుంటారు. స్థిరాస్తి రంగం తో పాటు షేర్ మార్కెట్ ని కూడా ఆశ్రయిస్తారని ఓ షేర్ బ్రోకర్ వెల్లడించారు.

# ప్లీజ్ రౌడీ.. తమ్ముడిలా ట్రై చేయొచ్చుగా!!

విజయ్ దేవరకొండ హీరోగా ప్రస్తుతం లైగర్ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. పూరి జగన్నాద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమా ప్రారంభం అయ్యి దాదాపుగా రెండేళ్లు కావస్తుంది. కరోనా కారణంగా షూటింగ్ ముందుకు సాగడం లేదు. కరోనా సెకండ్ వేవ్ కారణంగా నిలిచి పోయిన




షూటింగ్ ను పునః ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరో వైపు జూనియర్ రౌడీ స్టార్ ఆనంద్ దేవరకొండ మాత్రం దూసుకు పోతున్నాడు. మొదటి సినిమా దొరసాని తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చినా ఆ తర్వాత మాత్రం గ్యాప్ రాకుండా జాగ్రత్త పడుతున్నాడు.ఆనంద్ దేవరకొండ రెండవ సినిమా మిడిల్ క్లాస్ మెలోడీస్ ను డైరెక్ట్ ఓటీటీ ద్వారా విడుదల చేశారు. ఆ సినిమా తో కాస్త పాజిటివ్ టాక్ ను జూనియర్ దేవరకొండ దక్కించుకున్నాడు. ఆ సినిమా తర్వాత వెంటనే పుష్పక విమానం సినిమాను ఆనంద్ దేవరకొండ చేస్తున్నట్లుగా ప్రకటన వచ్చింది. వెంటనే సినిమా షూటింగ్ కూడా ప్రారంభించారు.. సినిమా షూటింగ్ ను ముగించినట్లుగా ఇటీవలే యూనిట్ సభ్యులు తెలియజేశారు. పుష్పక విమానంను థియేటర్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నారు. పుష్పక విమానంను ముగించిన ఆనంద్ నాల్గవ సినిమాను ఇప్పటికే ప్రకటించాడు.ప్రముఖ టెక్నీషియన్ అయిన కేవీ గుహన్ దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా సినిమా రూపొందబోతుంది. ఇటీవలే సినిమాను ప్రకటించిన మేకర్స్ వెంటనే షూటింగ్ ను మొదలు కూడా పెట్టేశారు. నేడు సింపుల్ గా షూటింగ్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సినిమాకు హైవే అనే టైటిల్ ను అనుకుంటున్నారు.

# 37 ఏజ్ లోనూ కరోనా సోకినా ఈ కంబ్యాక్ కి హ్యాట్సాఫ్!



37 ఏజ్ లోనూ టీనేజీ మిసమిసలతో కుర్రకారు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటిస్తోంది కత్రిన. కానీ ఇటీవల ఈ భామ గ్లామర్ కించిత్ తగ్గిందనే అభిమానులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రిన.. తన స్నేహితుడు విక్కీ కౌశల్ కి కోవిడ్ సోకడంతో స్వీయనిర్భంధంలో చికిత్స పొందారు. చికిత్సతో వేగంగానే కోలుకున్నారు. వైరస్ ప్రభావంతో కత్రిన గ్లామర్ కూడా తగ్గింది. అయితే కత్రిన మళ్లీ జిమ్ కెళ్లి ఫిట్ అండ్ హాట్ గా తయారైన సంగతి వేరే..ఇటీవల జిమ్ చేసి తిరిగి ట్రాక్ లో పడ్డ కత్రిన పాత అందాలతో మరోసారి అలరిస్తోంది. కత్రిన లేటెస్ట్ ఫోటోషూట్ అందుకు సాక్ష్యం. తాజాగా కత్రిన ఫ్లోరల్ క్రాప్ టాప్ తో మెరుపులు మెరిపిస్తున్న వీడియో వైరల్ గా మారింది. తనదైన మార్క్ చిరునవ్వులతో కత్రిన రకరకాల భంగిమల్లో ఫోజులివ్వగా మాషప్ వీడియోని వైరల్ చేసారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. అక్షయ్ కుమార్ –కత్రిన నటించిన సూర్యవంశీ విడుదల కావాల్సి ఉంది. తదుపరి కత్రిన టైగర్ 3లో నటిస్తోంది. అలాగే టైగర్ జిందా హై దర్శకుడు జాఫర్ తెరకెక్కించే మరో చిత్రంలో సూపర్ గాళ్ తరహా పాత్రలోనూ నటించనున్న సంగతి తెలిసిందే. టైగర్ సిరీస్ లో కత్రిన యాక్షన్ క్వీన్ గా వెలిగిపోతోంది. అందుకే తననే సూపర్ హీరోయిన్ గా మార్చేస్తున్నారు దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**